

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా





సంపుటి - 07 | సంచిక 31 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 01, జనవరి 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్











# అణచివేతలో.. ఎదుగుదల



జై భీమ్ సంస్థ ఎదుగుదలపై ఎదురుదాడి చేస్తున్నారు

ఎంత అణచివేస్తే అంత ఎదిగి చూపిస్తాం

ప్రజా సమస్యలు పట్టనోళ్ళే ప్రభుత్వాలలో ఎక్కువ మంది ఉన్నారు

జై భీమ్ సంస్థ ప్రస్థానం 10 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది

సంస్థ నిర్మాణంలో వందలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాను

వ్యవస్థ నడుపుదలలో అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాను

ప్రతిరోజు కష్టసాధ్యమైన సవాళ్లను స్వీకరిస్తున్నాను

అణువణువునా అవమానాలకు గురవుతున్నాను

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయంలో ప్రధానమైనది ప్రశ్నించడం

సమానత్వాన్ని చాటి చెప్పడమే జై భీమ్ సంస్థ లక్ష్యం

డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

కష్టాలను భరించాలంటే ఆనందాలను వదులుకోవాలని డాక్టర్ బరిగెల శివ అన్నారు. 2026 సంవత్సరంలో అడుగెడుతున్న శుభ సందరానే అశేష ప్రజానీకానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. విప్లవాత్మకమైన పోరాటాలలో విజయాలు సాధించకపోయినప్పటికీ తమ వంతుగా సమాజాన్ని ప్రభావితం చేయగల శక్తివంతంగా నిలబడుతున్నందుకు ఆనందంగా ఉందన్నారు. జై భీమ్ సంస్థలో పనిచేయాలంటే క్రమశిక్షణ కలిగి ఉండాలని ఎన్నో కష్టాలను ఇబ్బందులను ఎదుర్కొని సంస్థను నడిపిస్తున్నామన్నారు. జై భీమ్ సంస్థ ప్రస్థానం పది సంవత్సరాలు పూర్తి కావస్తుండగా 10సంవత్సరాల కష్ట కాలంలో నిజాయితీగా సమాజం కొరకు పని చేసినందుకు జాతీయ ఎడిటర్స్ సంఘం తనను ప్రత్యేకంగా గుర్తించి తెలంగాణ

- మిగతా 2లో..




# 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ రైజింగ్ విజన్ 2047 లక్ష్య సాధన దిశగా పయనిస్తున్నట్లు వెల్లడి

అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడి

ప్రతి కుటుంబం ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్ష

హైదరాబాద్, జై భీమ్ న్యూస్



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రైజింగ్ విజన్ 2047 లక్ష్య సాధన దిశగా పయనిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రభుత్వం క ృషి చేస్తోందని అన్నారు. కొత్త ఏడాది ప్రతి కుటుంబం ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. 2026 సంవత్సరంలో అభివ ృద్ధి, ప్రజా సంక్షేమంలో తెలంగాణ వేగవంతమైన పురోగతిని సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2026 నూతన సంవత్సర వేడుకలకు హైదరాబాద్ నగరం ముస్తాబైంది. నగరంలో వివిధ ప్రాంతాల్లో కొత్త సంవత్సర వేడుకలు ప్రారంభమయ్యాయి. అర్ధరాత్రి 12 గంటల వరకు వినోద కార్యక్రమాలు నిర్వహించి 2026 సంవత్సరం రాగానే పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకుంటారు. కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్న తరుణంలో రాజకీయ, సినీ, క్రీడా ప్రముఖులు సామాజిక మాధ్యమాల వేదికగా శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

యూరియా సరఫరాపై

## నిరంతర పర్యవేక్షణ

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో సమృద్ధిగా నిల్వలు

రైతులలో అనవసర ఆందోళనలు సృష్టించే ప్రయత్నాలు

రబీకి అవసరమైన 10.40 లక్షల టన్నులు యూరియా

ఇప్పటికే 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా

లక్ష టన్నులు అదనంగా యూరియా కొనుగోలు చేసిన రైతులు

యాప్ అమలు చేస్తున్న జిల్లాలలో ఎటువంటి ఇబ్బందులు లేవు

యాప్ పై దుష్ప్రచారం చేస్తూ తప్పదోవ పట్టించే యత్నం

యూరియా పంపిణీపై వ్యవసాశాఖ మంత్రి తుమ్మల వివరణ

2

## 2025లో ఏసీబీ దూకుడు 199 కేసులు, 273 మంది అరెస్ట్

2025లో తెలంగాణ ఏసీబీ 199 అవినీతి కేసులు నమోదు

మొత్తం 273 మంది అరెస్ట్, వీరిలో 176 మంది ప్రభుత్వ ఉద్యోగులు

అక్రమాస్తుల కేసుల్లో రూ. 96.13 కోట్ల విలువైన ఆస్తుల గుర్తింపు

ఫిర్యాదుల కోసం క్యూఆర్ కోడ్ ఆధారిత వ్యవస్థను ప్రారంభించిన ఏసీబీ

ఏడాది మొత్తం మీద 157 ట్రాప్ కేసులు నమోదు

4

## ప్రేమ పెళ్లిళ్లు 'స్టాక్ మార్కెట్' లాంటివి

మద్రాస్ హైకోర్టు కీలక వ్యాఖ్యలు!


ప్రేమ వివాహాల్లో ఒడిదుడుకులు సహజమన్న హైకోర్టు ధర్మాసనం

తమను కాదని వెళ్లిన కూతురి కోసం కోర్టుకెక్కిన వృద్ధ తల్లిదండ్రులు

యువతి మేజర్ అయినందున ఆమె నిర్ణయంలో జోక్యం చేసుకోలేమని స్పష్టీకరణ

పిల్లల మనోభావాలను తల్లిదండ్రులు కూడా అర్థం చేసుకోవాలని సూచన

5



జై భీమ్ — POWER OF PEOPLE — Jai Bheem TV

# 2025 సంవత్సరానికి శుభం కార్డు

**లాభాల్లో ముగిసిన సూచీలు**

**ముంబై, డిసెంబర్31(జై భీమ్ న్యూస్):**

గత నాలుగు సెషన్లుగా నష్టాలతోనే పయనం సాగించిన దేశీయ సూచీలు బుధవారం మాత్రం లాభాల జోరు అందుకుని 2025 సంవత్సరానికి శుభం పలికాయి. ముఖ్యంగా స్టీల్ స్టాక్స్ భారీ లాభాలను అందుకోవడం సూచీలకు కలిసొచ్చింది. అలాగే క్రూడాయిల్ ధరలు కాస్త తగ్గుముఖం పట్టడం, కనిష్టాల వద్ద మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపడం, అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు మార్కెట్లను ముందుకు నడిపాయి. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ భారీ లాభాలతో రోజును ముగించాయి గత సెషన్ ముగింపు (84, 675)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం 100 పాయింట్లకు పైగా లాభంతో మొదలైన సెన్సెక్స్ రోజుంతా అదే జోష్‌ను కొనసాగించింది. మధ్యాహ్నం తర్వాత ఆ లాభాలు మరింత పెరిగాయి. ఒక దశలో సెన్సెక్స్ 750 పాయింట్లకు పైగా లాభపడి 85, 437 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. చివరకు సెన్సెక్స్ 545 పాయింట్ల లాభంతో 85, 220 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 190 పాయింట్ల లాభంతో 26, 129 వద్ద స్థిరపడింద్గి ÷న్సెక్స్‌లో హిందుస్థాన్ పెట్రో, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, సెయిల్, బీపీసీఎల్, ఎల్ అండ్ టీ్గ ÷నాన్స్ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి. వోడాఫోన్ ఐడియా, హిందుస్థాన్ జింక్, పీబీ ఫిన్‌టెక్, టీసీఎస్, కెఫిన్ టెక్నాలజీస్ మొదలైన షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. బ్యాంక్ నిఫ్టీ 410 పాయింట్లు లాభపడింది. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 570 పాయింట్లు ఎగబాకింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 89.87గా ఉంది.

# పురాతన వస్తువుల విభజన కోసం కొత్త కమిటీ

**విభజన చట్టం ప్రకారం వస్తువుల పంపిణీ**

**హైదరాబాద్,డిసెంబర్31(జై భీమ్ న్యూస్):**

ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య పురాతన వస్తువుల విభజన కోసం కొత్త కమిటీ ఏర్పాటు అయింది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర మ్యూజియంలో ఉంచిన పురాతన వస్తువుల విభజన కోసం ఈ కమిటీ ఏర్పాటు చేయబడింది. ఏపీ పునర్ వ్యవస్థీకరణ చట్టం -2014 నిబంధనల ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య వస్తువుల పంపకం జరగనుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 8 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీ ఛైర్ పర్సన్‌గా రాష్ట్ర సృజనాత్మక, సాంస్కృతిక కమిషన్ ఛైర్ పర్సన్ తేజస్వీ పొడపాటి నియామకం జరిగింది. కన్వీనర్‌గా పురావస్తు, మ్యూజియం శాఖ కమిషనర్‌ను ప్రభుత్వం నియమించింది. కమిటీలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చరిత్ర విభాగ విశ్రాంత హెచ్ వోడీ ప్రొఫెసర్ వకులా భరణం రామకృష్ణతో పాటు పురావస్తు శాఖ, మ్యూజియంలో ఉన్నత హోదాల్లో పనిచేసి పదవీ విరమణ చేసిన పలువురు అధికారులు ఉన్నారు. పురాతన వస్తువుల విభజన కోసం తెలంగాణ రాష్ట్ర కమిటీలతో కొత్తగా ఏర్పాటైన కమిటీ సమావేశం కానుంది. రాష్ట్రానికి చెందిన పురాతన వస్తువులను గుర్తించి, ఎంపిక, పర్యవేక్షణ, పంపిణీకి ఈ కమిటీ చర్యలు తీసుకోనుంది. పురాతన వస్తువులను రాష్ట్రాక్రి బదిలీ చేయడం సహా మ్యూజియంలో భద్ర పరిచే చర్యలు తీసుకోనుంది. ఇందుకు సంబంధించి తదుపరి చర్యలు తీసుకోవాలని పురావస్తు , మ్యూజియంల కమిషనర్‌కు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ ఉత్తర్వులు జారీ చేశారు.

# సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సజీవదహనం

**ఆరుగురు మహిళలకు జీవితఖైదు**

**జగిత్యాల,డిసెంబర్31(జై భీమ్ న్యూస్):**

ఓ సాఫ్ట్‌వేర్ సజీవదహనం కేసులో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఆరుగురు మహిళలకు జీవిత ఖైదుతో పాటు పదివేల చొప్పున జరిమానా విధించింది. వివరాల్లోకి వెళితే...హైదరాబాద్‌లోని అల్వాల్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీరు రాచర్ల పవన్‌కుమార్(38) సజీవదహనం కేసులో జగిత్యాల జిల్లా న్యాయస్థానం సంచలన తీర్పు ఇచ్చింది. మృతుడి భార్యతో పాటు మరో ఐదుగురు మహిళలకు జీవితఖైదు విధిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. జగిత్యాలకు చెందిన విజయ్.. కొండగట్టుకు దాదాపు 1.5 కిలోమీటర్ల దూరంలో మంజునాథ ఆలయాన్ని, దాని పక్కనే కుటీరాన్ని నిర్మించుకున్నారు. విజయ్ తమ్ముడు జగన్ అనారోగ్యంతో మృతి చెందారు. విజయ్ కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు బావ పవన్‌కుమార్, భార్య కృష్ణవేణితో కలిసి 2020 అక్టోబరు 28న రాత్రి మంజునాథ ఆలయానికి చేరుకున్నారు. పవన్‌కుమార్ చేతబడి చేయించి తన భర్తను చంపించాడనే అనుమానంతో అక్కడే ఉన్న జగన్ భార్య సుమలత బంధువులతో కలిసి అతన్ని కుటీరంలోని ఓ గదిలో బంధించింది. అందరూ కలిసి.. పవన్ ఒంటిపై పెట్రోలు పోసి నిప్పంటించారు. పోలీసులు వచ్చి గది తాళం తీసే సరికే పవన్‌కుమార్ పూర్తిగా దహనమయ్యారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. పవన్ కుమార్ భార్య కృష్ణవేణితో పాటు మరో ఐదుగురి మహిళలను నిందితులుగా చేరుస్తూ ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన జగిత్యాల మొదటి అదనపు న్యాయమూర్తి ఎస్.నారాయణ ఆరుగురు మహిళలకు జీవిత ఖైదు, రూ.10 వేల చొప్పున జరిమానా విధిస్తూ బుధవారం తీర్పు వెలువరించారు.

# భార్యపై అనుమానంతో హత్య

**పల్నాడు,డిసెంబర్31(జై భీమ్ న్యూస్):**

భార్యా, భర్తల మధ్య అనుబంధం రోజు రోజుకు క్షీణించిపోతోంది. అనుమానం పెనుభూతంగా మారుతోంది. కట్టుకున్న భార్యను మోసం చేసి వివాహేతర సంబంధాలు పెట్టుకున్న భర్తలు ఉన్నట్లే, భర్తలను మోసం చేస్తున్న భార్యలు కూడా ఉన్నారు. చిన్న చిన్న కారణాలతో దంపతుల మధ్య గొడవలు తారాస్థాయికి చేరుతున్నాయి. ఇక అనుమానం ఉన్న భార్యా,భర్తల సంగతి చెప్పక్కర్లేదు. అనమానం అనే రోగంతో భార్యను భర్త అతి కిరాతకంగా హత్య చేసిన ఘటనలు ఇటీవల చాలానే చూశాం. ఇప్పుడు తాజాగా పల్నాడు జిల్లాలోనూ ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. అనుమానానికి ఓ నిండు ప్రాణం బలైంది. పల్నాడు జిల్లాలోని చిలకలూరిపేట మండలం వేలూరులో భార్యను భర్త దారుణంగా హత్య చేశాడు. వేలూరులో సాల్మన్ రాజు, పుష్ప దంపతులు నివాసముంటున్నారు. అయితే పెళ్ళైనప్పటి నుంచి భర్తకు భార్యపై అనుమానం ఉండేది. దీని కారణంగా ప్రతీరోజు ఇరువురి మధ్య గొడవలు జరిగేవి. అలాగే గత రాత్రి కూడా ఇదే విషయంపై దంపతుల మధ్య ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో కోపంతో ఊగిపోయిన భర్త సాల్మన్ రాజు భార్యపై అనుమానంతో పచ్చడి బండతో కొట్టాడు. తీవ్రంగా గాయపడిన పుష్ప అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ హత్యపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# అణచివేతలో ఎదుగుదల

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర ఎడిటర్స్ సంఘం అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికచేయడంతో పాటు అధికారికంగా బాధ్యతలను అప్పగించడం గొప్ప అనుభూతిని కలిగిస్తూ గొప్ప బాధ్యతను పెంచిందన్నారు.జాతీయ ఎడిటర్స్ సంఘం సభ్యునిగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా ప్రాతినిధ్యం వహించే అవకాశం లభించడమే కాకుండా తెలంగాణ ప్రజల ఆశయాల మేరకు ఆకాంక్షల మేరకు జై భీమ్ సంస్థను నడిపిస్తుండడం గర్వంగా ఉందన్నారు.ప్రజాస్వామ్య రక్షణ కోసం నా వంతు ప్రయత్నంగా ఒంటరిగా నిలబడుతూ రాజీలేని పోరాటం చేస్తున్నానని దానిని అనుభవిస్తూ ఆస్వాదిస్తున్న మాకు మాత్రమే దాని విలువ తెలుస్తుంది అన్నారు.ప్రతిరోజు ఆశయ లక్షసాధన కోసం అనుగుణంగా ప్రణాళికలను సిద్ధపరచుకొని ముందుకు సాగుతున్నామన్నారు.ప్రతి అడుగులో నూతన అనుభవాన్ని నేర్చుకుంటున్నామని కొత్త రకమైన అవమానాలను ఎన్నింటినో ఎదుర్కొంటూ అదిగమిస్తున్నామని తెలిపారు. సంస్థ నిర్మాణంలో భాగంగా కష్ట సాధ్యమైన సవాళ్లను స్వీకరిస్తుండడం ఎంతటి కఠినతరమైన జీవితాన్నైనా ఎదురుకోవడానికి సంసిద్ధంగా ఉండగలమని తెలిపారు.సవాళ్లను స్వీకరించే ధైర్య సాహసాలను ప్రదర్శించ లేనప్పుడు జర్నలిజంలో కొనసాగి కూడా వ ృధా అన్నారు. జఠిలమైన సమస్యలు ఎదురవగానే తప్పించుకుని పారిపోయే తత్వం కాకుండా ఎదురు నిలబడి ఎదురిస్తూ ముందుకు సాగడంలో నిజమైన జర్నలిజం దాగి ఉంటుందన్నారు.జై భీమ్ సంస్థ ప్రతిభను గుర్తించకుండా ప్రతిచోట అవమానపరుస్తున్నప్పటికిని అలాంటి అవమానాలతో పాటు ఎన్నో కుట్రలను ఎదుర్కొంటూ ముందుకు సాగుతున్నామన్నారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాన్ని నెరవేర్చే క్రమంలో ప్రధానమైన అంశంగా ప్రభుత్వాలను ప్రభుత్వ యంత్రాంగాలను ప్రశ్నించే విధానాన్ని ముఖ్యమైన అంశంగా పెట్టుకొని ముందుకు సాగుతున్నమన్నారు.ఆర్థికంగా ఆరోగ్యంగా ఆనందంగా ఉండాల్సిన క్షణాలను ఆర్థిక భారం కన్నీటి పర్యంతం దాడులను అనుభవిస్తుండడం ఆర్థిక ఇబ్బందులను తట్టుకొని నిలబడడం వంటివి 10 సంవత్సరాలలో లెక్కించలేనని అనుభవించామన్నారు.అవమానాలు నుండి అణిచివేతల నుండి ఎంతో ప్రాముఖ్యమైన సందేశాలను నేర్చుకుంటున్నామని వాటి ద్వారా సమాజంలో ఇంకా బలమైన శక్తిగా ఎదిగి సమాజ పరిరక్షణ కొరకు పనిచేస్తూ నిలబడగలమని వాటి ద్వారా ధైర్య సాహసాలను ప్రదర్శించే అవకాశాలు లభిస్తాయన్నారు.నేటి సమాజంలో జీవించడమే గగనమైపోతుండగా అంబేద్కర్ ఆశయం కోసం బ్రతకడం ఒకెత్తైతే సమాజం నుండి ఎదురవుతున్న ప్రతి సమస్యను భరిస్తూ బ్రతకడం మరొక ఎత్తుగా భావిస్తామన్నారు.వయసు చిన్నదైనా పెద్ద అనుభవాన్ని అలవర్చుకోవడం కోసం అహర్నిశలు కష్టపడుతూ రాత్రింబగల శ్రమ పడుతూ జై భీమ్ సంస్థకు మంచి పేరు సంపాదించి పెట్టుకోవాలని చెప్పుకోలేనంతగా ప్రయాస పడుతున్నామన్నారు.ఒకరి మెప్పు కోసం ఆరాట పడాల్సిన అవసరం లేదని ఒకరి గొప్పల కోసం పొగడాల్సిన పనిలేదని సమయాన్ని బట్టి సందరాన్నీ బట్టి మంచికి మంచి చెడుకు చెడు అనే విధంగా ఎక్కడ తగ్గకుండా ఎవరికీ లొంగకుండా జర్నలిజం అనే వ ృత్తిని ఎంచుకొని కష్టపతూ దానిని ఇష్టపడి జై భీమ్ సంస్థను నడిపిస్తున్నానన్నారు.ప్రస్తుతం సమాజంలో విపరీతమైన గడ్డుకాలం నడుస్తుందని అధికారం అడ్డం పెట్టుకొని అణిచివేతను ప్రదర్శిస్తున్న ప్రభుత్వాలను తట్టుకొని నిలబడడం ఎవరి తరం కావడం లేదన్నారు.వ్యవస్థలు వ్యవస్థ రంగాలు ప్రభుత్వాలు ప్రభుత్వ రంగాలు న్యాయస్థానాలు న్యాయస్థానాల రంగాలు చట్టాలు చట్టాల తాలూకు రంగాలు వాళ్లకు వాళ్లే ప్రభుత్వాలకు సహకరిస్తూ సమాజంపై ప్రభుత్వాలు కొనసాగిస్తున్న అణిచివేతను పెంచి పోషిస్తున్నారన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఎదిరించి నిలబడాలంటే ఎంతటి ధైర్య సాహసాలు ఎంతటి శక్తి సామర్థ్యాలు సంపాదించుకోవాలో అది కేవలం జై భీమ్ సంస్థ వల్ల తప్ప మరీ సంస్థ వల్ల సాధ్యపడడం లేదన్నారు.అధికారమనే శక్తిని సామాన్యులపై ఉపయోగిస్తూ సామాన్యుల జీవితాలను ఆగం చేస్తున్న వ్యక్తులకు శక్తులకు కుయుక్తులకు సహకరిస్తున్న ప్రభుత్వాలు నీతి తప్పుతున్న రన్నారు.తిరుమలయాపల్లి అను మారుమూల గ్రామం నుండి హైదరాబాదుకు వచ్చి 15 సంవత్సరాలు గడుస్తుండగా 10 సంవత్సరాల కాలం పాటు జై భీమ్ సంస్థను ప్రధాన పత్రికలు ప్రధాన టీవీలు ప్రధాన సంస్థలతో పోటీపడి వాటిని మించి సమాజంలో ఎలాంటి ఎదుగుదలను ప్రదర్శిస్తున్నామో తెలుగు రాష్ట్రాల ప్రజలు సూక్ష్మంగా గమనిస్తున్నారన్నారు.నిజాయితీని కూడా అబద్ధంగా ప్రచురిస్తూ ప్రచారం చేసే దుర్మార్గమైన స్థితిలోనికి నేటి మీడియా నేటి ప్రభుత్వాలు చేరిపోయాయని వాటిని ఎదిరిస్తూ నిలబడడం మామూలు విషయం కాదన్నారు.అందరిలాగా ఆషామాసి జర్నలిజాన్ని చేయడానికి జై భీమ్ సంస్థను నిర్మించుకోలేదని స్పష్టం చేశారు.ఒకరికి నచ్చడం కోసం ఒకరి మెప్పుకోసం పనిచేయడంలో ఎలాంటి విశ్వాసం బలపడదనిగానీ సంస్థ నిర్మాణంలో భాగంగా సమాజానికి అనుకున్న దాన్ని అందించాలన్నారు.సమాజానికి మంచి చేయాలనే తలంపు లేనోళ్లే ఎక్కువగా చెడును తలపెడుతున్నారని అందులో అన్ని రకాల వ్యక్తులు అన్ని వ్యవస్థల శక్తులు కలరన్నారు.ప్రపంచవ్యాప్తంగా జై భీమ్ సంస్థను ఆదరిస్తున్న తెలుగు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.సంస్థ నిర్మాణాన్ని ఆదరిస్తూ అభినందిస్తూ ఉండగా నిలుస్తున్న అశేష ప్రజానీకానికి సంస్థ నిర్వహిస్తున్న సేవలను నిజాయితీగా ఎప్పటికప్పుడు సమాజం ముందు ఉంచుతున్నామన్నారు.సమాజ రక్షణ కోసం పాటుపడుతున్న జై భీమ్ సంస్థకు ప్రతి ఒక్కరూ అండదండగా నిలవాలని కోరారు.

# యూరియా సరఫరాపై నిరంతర పర్యవేక్షణ

**రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో సమృద్ధిగా నిల్వలు**
**రైతులలో అనవసర ఆందోళనలు సృష్టించే ప్రయత్నాలు**
**రబీకి అవసరమైన 10.40 లక్షల టన్నులు యూరియా**
**ఇప్పటికే 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా**
**లక్ష టన్నులు అదనంగా యూరియా కొనుగోలు చేసిన రైతులు**
**యాప్ అమలు చేస్తున్న జిల్లాలలో ఎటువంటి ఇబ్బందులు లేవు**
**యాప్ పై దుష్ప్రచారం చేస్తూ తప్పదోవ పట్టించే యత్నం**
**యూరియా పంపిణీపై వ్యవసాశాఖ మంత్రి తుమ్మల వివరణ**

**హైదరాబాద్,డిసెంబర్31(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రంలో ఎరువుల సరఫరాపై ప్రభుత్వం నిరంతర పర్యవేక్షణ చేపడుతోందని, అన్ని జిల్లాల్లో సమృద్ధిగా నిల్వలు ఉన్నప్పటికీ రైతులలో అనవసర ఆందోళనలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.బీ సీజన్‌కు అవసరమైన మొత్తం 10.40 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాలో ఇప్పటికే సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేసినట్లు మంత్రి తెలిపారు. గత సంవత్సరం డిసెంబర్ నెల అమ్మకాలతో పోలిస్తే, ఈ డిసెంబర్‌లో రైతులు లక్ష మెట్రిక్ టన్నుల మేరకు అదనంగా యూరియా కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో గత ఏడాది రబీ సీజన్‌లో 79.54 లక్షల ఎకరాల్లో పంటలు సాగవగా, ఈ సంవత్సరం ఇప్పటివరకు 13.89 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగైనట్లు అధికారులు మంత్రికి వివరించారు. ఇందులో ప్రధాన పంటలైన వరి 3.94 లక్షల ఎకరాల్లో నాట్లు పూర్తవగా, మొక్కజొన్న 5.45 లక్షల ఎకరాల్లో సాగైనట్లు తెలిపారు. ప్రస్తుతం దుక్కిలో వేసుకునే డి.ఎ.పీ మరియు కాంప్లెక్స్ ఎరువులను రైతులు అధికంగా కొనుగోలు చేస్తున్నారని, మొక్కజొన్న సాగు చేస్తున్న జిల్లాలలో మరియు కొన్నిచోట్ల రైతులు ముందస్తు జాగ్రత్తగా యూరియా బస్తాలు కూడా కొనుగోలు చేస్తున్నారని మంత్రి చెప్పారు. అయితే ముందుగానే అవసరమైన మేరకు ఎరువులను రాష్ట్రానికి తెప్పించి నిల్వ ఉంచినందున రైతులకు ఎక్కడా కొరత లేకుండా సరఫరా చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని, ఇప్పటికే రైతులకు సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణీ చేసినట్లు మంత్రి వెల్లడించారు. సొసైటీకి గానీ, రిటైల్ షాప్‌కు గానీ వచ్చే ప్రతి రైతుకూ యూరియా బస్తాలు అందుతున్నాయని చెప్పారు. మండల అధికారులు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, సహాయ సంచాలకులు అన్ని మండలాల్లో విస్తృతంగా పర్యటిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా యూరియా సరఫరా చేయాలని మంత్రి ఆదేశించారు. డీలర్ల వద్ద ఉన్న నిల్వల సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేయాలని, అందరూ ఒకే కేంద్రానికి వచ్చి ఇబ్బందులు పడకుండా మండలాల్లో ఉన్న అన్ని రిటైల్ కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉంచాలని సూచించారు. ÷ూప్ అమలవుతున్న జిల్లాలలో యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తడం లేదని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 5 జిల్లాల్లో దాదాపు లక్ష మంది రైతులు యాప్ ద్వారా 3.19 లక్షల యూరియా బస్తాలు కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.



## ఆలయాల్లో అపచారాలు జరిగితే ఉపేక్షించడం

**వరుస ఘటనలపై మంత్రి ఆనం హెచ్చరిక**

**నెల్లూరు,డిసెంబర్31(జై భీమ్ న్యూస్):**

ఆలయాల్లో తప్పులు,అపచారాలు జరిగితే ఉపేక్షించబోమని, ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి హెచ్చరించారు. ద్రాక్షారామం, సింహాచలం, నంద్యాల ఘటనలపై ఆత్మకూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. ఘటనలపై వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టామని, పూర్తి స్థాయిలో విచారించి చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. కోనసీమ జిల్లాలోని ద్రాక్షారామం భీమేశ్వర ఆలయం వెలుపుల శివలింగాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిని సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు గుర్తించి అరెస్ట్ చేశారు. ఆలయ సిబ్బందిపై కక్షతో అర్ధరాత్రి వేళ నిందితుడు ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు తేలింది. దేవాదాయ శాఖ అధికారులు వెంటనే ఆలయంలో నూతన శివలింగాన్ని ప్రతిష్ఠించి పూజా కార్యక్రమాలు చేపట్టారు. నంద్యాలలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వెండి వస్తువుల స్థానంలో నకిలీ వస్తువులు పెట్టిన విషయమై కర్నూలు దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్‌ను విచారణాధికారిగా నియమించాం. వెండి ఆభరణాలు తిరిగి స్వామివారికి చేరే వరకు తప్పు చేసినవారిని వదిలిపెట్టమని హెచ్చరించారు. సింహాచలం అప్పన్న ప్రసాదంలో పురుగు రావడాన్ని గుర్తించి తెలిపిన భక్తుడితో దురుసుగా ప్రవర్తించిన ఆలయ ప్రసాదం కౌంటర్ ఉద్యోగిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈవోను ఆదేశించామని అన్నారు. ఇప్పటికే ఎఫ్ఐఆర్‌ను నమోదు అయింది. ఆలయాల పరిరక్షణ, సామాన్య భక్తుల భద్రత కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యం. గతంలో ఎన్నడూ లేని విధంగా ముక్కోటి ఏకాదశి రోజున దేవాలయాలకు భక్తులు భారీగా తరలి వచ్చారని అని మంత్రి తెలిపారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్

**పెండింగ్ బిల్లుల కోసం 713 కోట్లు విడుదల**

హైదరాబాద్,డిసెంబర్31(జై భీమ్ న్యూస్): ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల కోసం 713 కోట్ల రూపాయలు విడుదల చేసింది. డిసెంబర్ మాసానికి సంబంధించిన బిల్లుల విడుదలకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఆర్థిక శాఖ ద్వారా బుధవారం 713 కోట్ల రూపాయల బిల్లులు విడుదల అయ్యాయి. ఉద్యోగ సంఘాలకు ప్రతినెల 700 కోట్ల రూపాయలు విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. జూన్ నెలాఖరులో183 కోట్ల రూపాయలు విడుదల చేసింది. ఆగస్టు నుంచి ప్రతినెల కనీసం 700 కోట్ల రూపాయల చొప్పున విడుదల చేస్తోంది. విడుదలైన బిల్లుల్లో గ్రాట్యూటీ, జీపీఎఫ్, సరెండర్ లీవ్, అడ్వాన్స్‌లు ఉన్నాయి.

# శివలింగం ధ్వంసం కేసులో పురోగతి

**నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు**

అమలాపురం,డిసెంబర్31(జై భీమ్ న్యూస్): ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో కపాలేశ్వర స్వామి శివలింగం ధ్వంసం కేసులో పోలీసులు పురోగతి సాధించారు. 24 గంటల్లోనే కేసును చేధించి.. నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ కేసుపై అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా మీడియాతో మాట్లాడుతూ.. ఆలయ ఉద్యోగులతో వివాదాలే శివలింగం ధ్వంసానికి కారణమని తెలిపారు. ద్రాక్షారామ భీమేశ్వర స్వామి ఆలయంలో శివలింగం ధ్వంసం కేసులో రామచంద్రపురం మండలం తోటపేటకు చెందిన శీలం శ్రీనివాస్‌ను అరెస్ట్ చేశామన్నారు. ఇంటి వద్ద ఆలయ ఉద్యోగులతో పంట కాలువ స్థలం వివాదం నేపథ్యంలోనే ఈ సంఘటన జరిగిందని వెల్లడించారు. ఆలయ పూజారి శివలింగానికి పూజ చేయడం చూసి రాత్రి ఒంటిగంట సమయంలో శ్రీనివాస్ శివలింగాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. కేసు పూజారి మీదకు వెళుతుందని పక్కా ప్రణాళికతో నిందితుడు శివలింగాన్ని ధ్వంసం చేసినట్లు చెప్పారు. శ్రీనివాస్‌కు ఎటువంటి రాజకీయ నేపథ్యం లేదని ఎస్పీ స్పష్టం చేశారు. అలాగే ఈ కేసును త్వరితగతిన ఛేదించిన పోలీసులకు ఎస్పీ రాహుల్ మీనా రివార్డులు అందజేశారు.

# గట్టమ్మ ఆలయం వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి





### భక్తుల సౌకర్యార్థం నూతన పార్కింగ్ ఏర్పాటు

**ములుగు జిల్లా, 31 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

ములుగు జిల్లా కేంద్రానికి సమీపంలోని గట్టమ్మ గుట్ట వద్ద నిర్మించనున్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, అలాగే గట్టమ్మ ఆలయం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నూతన పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా%--%శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. బుధవారం ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మ దేవాలయం వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులు, ఆర్టీసీ బస్సులు మరియు ప్రైవేట్ వాహనాల పార్కింగ్ ఏర్పాట్లను మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు వెళ్లే భక్తులు, పర్యాటకులు ముందుగా గట్టమ్మ తల్లిని దర్శించుకున్న అనంతరమే తమ ప్రయాణాన్ని కొనసాగిస్తారని పేర్కొన్నారు. జాతీయ రహదారి ఆనుకొని ఉన్న గట్టమ్మ ఆలయం వద్ద భక్తులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ముఖ్యంగా ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, పార్కింగ్ ప్రాంతం నుంచి ఆలయానికి వెళ్లే మార్గంలో ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల సాఫీ రాకపోకలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పార్కింగ్ ప్రాంతంలో వాహనదారులకు స్పష్టత కోసం రేడియం స్టిక్కర్లు, దిశానిర్దేశక సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని, రాత్రి వేళల్లో కూడా స్పష్టంగా కనిపించేలా ప్రకాశవంతమైన సూచికలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి, పార్కింగ్ సదుపాయాల ఏర్పాటు వల్ల భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా అమ్మవారిని దర్శించుకునే అవకాశం ఉంటుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, ఆర్ అండ్ బి శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరి పానకాల స్వామి ఆలయంలో పానకంలో బొద్దింకలు





### భక్తుల ఆగ్రహం - ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

**మంగళగిరి, 31 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ పుణ్యక్షేత్రం మంగళగిరి పానకాల స్వామి ఆలయంలో భక్తులకు ప్రసాదంగా అందజేసే పానకంలో బొద్దింకలు ఉన్నాయని భక్తులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. ఈ ఘటన ఆలయానికి వచ్చిన భక్తుల్లో తీవ్ర ఆందోళనతో పాటు ఆగ్రహాన్ని రేకెత్తించింది. పవిత్రంగా భావించే ప్రసాదంలో ఇలాంటి అపరిశుభ్రత కనిపించడాన్ని భక్తులు జీరి?ంచుకోలేకపోతున్నారు. ఈ విషయాన్ని భక్తులు ఆలయ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లగా, ప్రధాన పూజారి రఘురాం అనుచితంగా, నిర్లక్ష్యంగా స్పందించారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. "ఎవరికీ చెప్పుకుంటారో చెప్పుకోండి" అంటూ మాట్లాడినట్లు భక్తులు చెబుతున్నారు. భక్తుల ఆరోగ్యం, విశ్వాసంతో ముడిపడి ఉన్న అంశంలో ఈ తరహా వ్యాఖ్యలు మరింత ఆగ్రహానికి కారణమవుతున్నాయి. పవిత్ర ప్రసాదాల తయారీలో పరిశుభ్రత అత్యంత కీలకమని, ఇలాంటి ఘటనలు ఆలయ ప్రతిష్టకే కాకుండా వేలాది భక్తుల విశ్వాసానికి తీవ్ర భంగం కలిగిస్తాయని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పానకం తయారీ ప్రక్రియలో కనీస పరిశుభ్రతా ప్రమాణాలు పాటించారా? నాణ్యత తనిఖీలు జరిగాయా? అన్న ప్రశ్నలు ఇప్పుడు ఉత్పన్నమవుతున్నాయి. ఈ ఘటనపై పానకం సరఫరా బాధ్యత వహిస్తున్న కాంట్రాక్టర్ ఇప్పటివరకు స్పందించకపోవడం, అలాగే ఆలయ ఈవో కూడా దీనిపై స్పష్టమైన చర్యలు తీసుకోకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. భక్తుల ఫిర్యాదులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం పాలనాపరమైన వైఫల్యమేనని పలువురు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కఠినంగా స్పందించాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. పానకం సరఫరా కాంట్రాక్టర్‌ను వెంటనే రద్దు చేయాలని, బాధ్యులపై సస్పెన్షన్‌తో పాటు శాఖాపర విచారణ చేపట్టాలని, ఆరోగ్య శాఖ, ఫుడ్ సేఫ్టీ అధికారులతో సమగ్ర తనిఖీలు నిర్వహించాలని వారు కోరుతున్నారు. భక్తుల ఆరోగ్యంతో చెలగాటం ఆడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటేనే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని స్పష్టం చేస్తున్నారు. ఇది కేవలం ఒక ఆలయ ఘటనగా కాకుండా, ప్రభుత్వానికి సంబంధించిన బాధ్యతగా భావించి, దేవాదాయ శాఖ నేరుగా జోక్యం చేసుకుని తక్షణ చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు. మాటలతో కాదు, స్పష్టమైన చర్యలతోనే భక్తుల విశ్వాసం తిరిగి పొందవచ్చని ప్రజలు ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక ఇస్తున్నారు.

# మహబూబాబాద్ పట్టణంలో ప్రధాన కూడళ్లలో కట్టుదిట్టమైన బందోబస్తు

### టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి

**మహబూబాబాద్, 31 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**




న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, డీఎస్పీ నంబూరు తిరుపతి రావు గారి సూచనల ప్రకారం ఈరోజు సాయంత్రం 6 గంటల నుండి మహబూబాబాద్ పట్టణంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని మూడుకోట్ల సెంటర్, ముత్యాలమ్మ సెంటర్, నెహ్రూ సెంటర్, ఎఫ్ఆర్ఓ సెంటర్, వివేకానంద సెంటర్, బస్టాండ్, జింకల సెంటర్, వైఎస్సార్ సెంటర్, కురవి రోడ్ తదితర ప్రధాన కూడళ్లలో వాహనాల తనిఖీలు (వెహికల్ చెకింగ్)తో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. న్యూ ఇయర్ వేడుకల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ భద్రతా చర్యలకు ప్రజలందరూ పోలీసులకు సంపూర? సహకారం అందించాలని టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ కాంగ్రెస్ సేవ దళ్ అధ్యక్షులు మోహన్ గౌడ్

**వరంగల్ : (జై భీమ్ న్యూస్)**



నూతన సంవత్సర సందర్భంగా.. ప్రజా ప్రతినిధులకు, పార్టీ నేతలకు, మిత్రులకు శ్రేయోభిలాషులకు, ప్రజలందరికీ నూతన సంవత్సర - 2026 శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని వరంగల్ కాంగ్రెస్ సేవ దళ్ అధ్యక్షులు మోహన్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. గత సంవత్సరం ఎదురైన సవాళ్లను అధిగమించి, కొత్త సంవత్సరం శాంతి, సౌభాగ్యం, సంతోషం, ఆరోగ్యం, అభివృద్ధితో నిండి ఉండాలని,ప్రజల జీవితాల్లో ఆనందం పెరగాలని, రైతులకు మంచి పంటలు, యువతకు ఉపాధి అవకాశాలు, విద్యార్థులకు విజయాలు, మహిళలకు భద్రత, వృద్ధులకు ఆదరణ లభించాలని వారు కోరారు. సమాజంలో సౌహార్దం, ఐక్యత పెరిగి రాష్ట్రం, దేశం మరింత అభివృద్ధి సాధించాలని మోహన్ గౌడ్ ఆకాంక్షించారు.

# ఏబీవీపీ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేద్దాం

### కేయూలో గోడ పత్రికల ఆవిష్కరణ
### విద్యార్థులకు అంబాల కిరణ్ పిలుపు




**హన్మకొండ, 31 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) కాకతీయ విశ్వవిద్యాలయం శాఖ ఆధ్వర్యంలో, కేయూ పరిపాలన భవనం ముందు ఏబీవీపీ రాష్ట్ర మహాసభలకు సంబంధించిన గోడ పత్రికలను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఏబీవీపీ పూర్వ రాష్ట్ర కార్యదర్శి, ప్రస్తుత స్టేట్ వర్కింగ్ కమిటీ సభ్యులు అంబాల కిరణ్ ముఖ్య అతిథిగా హాజరై గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబాల కిరణ్ మాట్లాడుతూ, జనవరి 3, 4, 5 తేదీల్లో శంషాబాద్‌లో నిర్వహించనున్న ఏబీవీపీ రాష్ట్ర మహాసభలకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని వాటిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ రాష్ట్ర మహాసభల్లో విద్యారంగ ప్రస్తుత స్థితి, రాష్ట్ర పరిస్థితులు, విశ్వవిద్యాలయాల సమస్యలు, జాబ్ క్యాలెండర్ వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించి తీర్మానాలు ప్రవేశపెట్టడం జరుగుతుందని తెలిపారు. ఆ తీర్మానాలను ఆమోదం పొందిన అనంతరం ప్రభుత్వానికి అందజేస్తామని చెప్పారు. అలాగే రాబోయే రోజుల్లో ఏబీవీపీ చేపట్టనున్న కార్యక్రమాల రూపకల్పన కూడా ఈ మహాసభల్లో జరుగుతుందని పేర్కొన్నారు. విద్యావ్యవస్థను మరింత బలోపేతం చేయడం, విద్యార్థుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం కోసం ఈ మహాసభలు ఎంతో కీలకమని, అందుకే విద్యార్థులంతా భాగస్వాములై ఈ మహాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ కాకతీయ విశ్వవిద్యాలయం అధ్యక్షులు హరికృష?, కార్యదర్శి జ్ఞానేశ్వర్‌తో పాటు అఖిల్, రాజు, సాయి, రజినీకాంత్, శివరాజ్, మాధవ్, వీక్షితా, భరత్, మధు తదితర విద్యార్థి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరంగల్‌లో సెక్టార్ మీటింగ్ నిర్వహణ

### గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై అంగన్వాడీ టీచర్లకు అవగాహన



**వరంగల్, 31 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

వరంగల్ ప్రాజెక్టు చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ అధికారి శ్రీమతి విద్యా గారి అధ్యక్షతన, సూపర్వైజర్ పద్మావతి గారి ఆధ్వర్యంలో వరంగల్ నగరంలోని పద్మశాలి భవన్ (కొత్తవాడ)లో సెక్టార్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి అనిల్ కుమార్ ఈదురు హాజరై, గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై అంగన్వాడీ టీచర్లకు విస్తృత అవగాహన కల్పించారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు అందిస్తున్న సేవలు అత్యంత కీలకమని పేర్కొంటూ, మొదటి కాన్పులో ఆడపిల్ల జన్మించిన తరువాత రెండో కాన్పు సమయంలో లింగ నిర్ధారణ పరీక్షలకు వెళ్లే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, అటువంటి సందరాల్లో గర్భిణీలను నిశితంగా పర్యవేక్షించాలని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది సమన్వయంతో పనిచేసి మాతా%--%శిశు సేవలను మరింత బలోపేతం చేయాలని కోరారు. మాతృ మరణాలు, శిశు మరణాలు తక్కువగా ఉన్న దేశమే అభివృద్ధి చెందిన దేశంగా పరిగణించబడుతుందని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ పేర్కొంటుందని తెలిపారు. మన దేశంలోనూ ఉన్నత స్థాయి సేవలు అందించాల్సిన అవసరం ఉందని అన్నారు. చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ అధికారి విద్యా మాట్లాడుతూ, ప్రతి మహిళ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, అలాగే అంగన్వాడీ టీచర్లు తమ గ్రామ పరిధిలో మహిళలకు మహిళా%--%శిశు సంక్షేమ శాఖ అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ పావని మాట్లాడుతూ, పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిషేధ చట్టం, అంతర్గత ఫిర్యాదుల కమిటీ (ఐసీసీ), లోకల్ కమిటీ (ఎల్సీ), షీ బాక్స్‌పై అవగాహన కల్పించారు. అలాగే కొత్తవాడ సెక్టార్ సూపర్వైజర్ పద్మావతి గారు మాట్లాడుతూ, అంగన్వాడీ టీచర్లు తమ సెంటర్ పరిధిలోని పిల్లల గ్రోత్ మానిటరింగ్, ఎఫ్.సి.ఆర్, ఇతర అన్ని రకాల నివేదికలను ఎల్లప్పుడూ అప్డేట్‌గా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ స్వరూప, ఆరోగ్య కార్యకర్త విజయ, అంగన్వాడీ టీచర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విధానాలతో నేతన్నలకు అన్యాయం

సిరిసిల్ల,డిసెంబర్31(జై భీమ్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతో నేత కార్మికులకు అన్యాయం జరుగుతున్నదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. సిరిసిల్ల అపారెల్ పార్క్‌ను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. అపారెల్ పార్క్‌లో తమ హయాంలో వచ్చిన రెండు పరిశ్రమలు మినహా ఇప్పటివరకు కొత్తగా ఒక్కటీ రాలేదని చెప్పారు. 25 వేల మంది మహిళలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో తాము పార్క్ ఏర్పాటు చేశామని కేటీఆర్ చెప్పారు. సంక్రాంతి లోపు వర్కర్ టూ ఓనర్ పథకం లబ్దిదారులను ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేదంటే 10 వేల మందితో నిరసన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు.

జై భీమ్
POWER OF PEOPLE

# మడికొండ పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ

సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత




**వరంగల్, 31 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మడికొండ పోలీస్ స్టేషన్ను సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం సందర్శించారు. ఈ సందరరేగా మడికొండ ఇన్స్పెక్టర్ పి. కిషన్, కాజిపేట్ ఏసీపీ పి. ప్రశాంత్ రెడ్డి డీసీపీకి గౌరవ సూచకంగా పూల మొక్కను అందజేసి ఆహ్వానించారు. అనంతరం పోలీస్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. తనిఖీలో భాగంగా స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో డీసీపీ మాట్లాడి, వారి కిట్ ఆర్టికల్స్ను పరిశీలించారు. స్టేషన్ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించిన అనంతరం, ఇన్స్పెక్టర్ కిషన్, కాజిపేట్ ఏసీపీ ప్రశాంత్ రెడ్డిలఆధ్వర్యంలో మామిడి చెట్టును నాటారు. అనంతరం స్టేషన్లోని అన్ని గదులు, పరిసరాలను ప్రత్యక్షంగా పరిశీలించిన డీసీపీ, గత మూడు సంవత్సరాల నేర గణాంకాలకు సంబంధించిన వివరాలు తీసుకుని, నేరాల తగ్గింపుకు చేపట్టిన చర్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నివారణకు తీసుకుంటున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మీటింగ్ అనంతరం పోలీస్ సిబ్బందిని ఉద్దేశించి డీసీపీ ధార కవిత మాట్లాడుతూ ు గ్రౌండ్ లెవెల్లో పనిచేసే సిబ్బంది పాత్రే సమాజంలో పోలీస్ ఇమేజ్ను పెంచుతుందని అన్నారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి, చిన్న సమస్యకైనా వెంటనే స్పందించి పరిష్కరించాలని సూచించారు. నేర నియంత్రణపై ప్రత్యేక ద ృష్టి సారించి, రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్లు ఉన్న వ్యక్తులపై నిరంతరం నిఘా ఉంచాలని, వారి జీవన విధానం, పునర్నేరాలకు పాల్పడుతున్నారా లేదా అన్న విషయాలను పర్యవేక్షించాలని ఆదేశించారు. మహిళలు, పిల్లలు, వ ృద్ధులు స్టేషన్కు వచ్చినప్పుడు వారి సమస్యలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. అలాగే సిబ్బంది తమ ఆరోగ్యం, కుటుంబ విషయాలపై కూడా శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాజిపేట్ ఏసీపీ పింగిలి ప్రశాంత్ రెడ్డి, ఇన్స్పెక్టర్ పి. కిషన్, ఎస్ఐలు రాజబాబు, రాజ్కుమార్, రామ్మోహన్తో పాటు మడికొండ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ సర్పంచులు





**హైద్రాబాద్, 31 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

జనగామ జిల్లా రఘునాథ్పల్లి మండలానికి చెందిన నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు, హైదరాబాద్లో జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డిను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీ వారాల రమేష్ యాదవ్ గారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందరరేగా సర్పంచులను ఎమ్మెల్యేకి పరిచయం చేస్తూ, గ్రామస్థాయి ఎన్నికల్లో వారి గెలుపుకు సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు క ృతజ్ఞతలు తెలిపారు. అలాగే ముందస్తుగా నూతన సంవత్సరం 2026 శుభాకాంక్షలను ఎమ్మెల్యేకు మరియు పార్టీ శ్రేణులకు తెలియజేశారు. గ్రామాల అభివ ృద్ధికి సంబంధించిన అంశాలపై కూడా ఈ సమావేశంలో చర్చించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో రఘునాథ్పల్లి మండలంకు చెందిన గోవర్ధనగిరి సర్పంచ్ తోటకూరి సదానందం, మేకలగట్టు సర్పంచ్ ఇల్లేందుల రవి, మాజీ ఎంపీటీసీ శాగా నాగరాజు, ఆర్.ఆర్.బంగ్లా సర్పంచ్ ఎడమ కోమలత కనుకరాజు, ఖిలషాపూర్ గ్రామ పార్టీ కోఆర్డినేటర్ ముప్పిడి శ్రీనివాస్, మదారం గ్రామ శాఖ అధ్యక్షులు ఉమ్మగొని ఉప్పలయ్య, ఎల్లారెడ్డిగడ్డం గ్రామ ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు నేతావత్ వీరన్న, రఘునాథ్పల్లి సోషల్ మీడియా ఇంచార్జి జోగు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీతో మండలంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలనే సంకల్పం వ్యక్తమైందని పార్టీ వర్గాలు తెలిపాయి.

# న్యూఇయర్లో ప్రవేశించిన న్యూజిలాండ్

న్యూఢిల్లీ,డిసెంబర్31(జై భీమ్ న్యూస్): ప్రపంచం అంతా న్యూ ఇయర్ జోష్ కనిపిస్తోంది. కొత్త ఏడాది 2026కు స్వాగతం పలిచేందుకు ప్రజలంతా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే కొన్ని దేశాలు న్యూ ఇయర్ను గ్రాండ్గా వెల్కమ్ చేశాయి. న్యూజిలాండ్లో కొత్త సంవత్సర వేడుకలు అంబరాన్ని అంటాయి. అక్లాండ్ బాణాసంచా వెలుగులతో నిండిపోయింది. ప్రతీసారి కొత్త సంవత్సరం వేడుకలు న్యూజిలాండ్లో జరుగుతాయని చాలా మంది భావిస్తుంటారు. అయితే, అది నిజం కాదు, న్యూజిలాండ్ కన్నా ముందే పసిఫిక్ మహాసముద్రంలోని కిరిబాటీ ద్వీప దేశానికి ప్రపంచంలో అన్ని దేశాల కన్నా ముందే న్యూ ఇయర్ వస్తుంది.

# అగ్రంపహాడ్ జాతర ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలి





పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**ఆత్మకూరు, 31 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

అగ్రంపహాడ్లో నిర్వహించనున్న శ్రీ సమ్మక్క%--%సారలమ్మ జాతరను పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో తగిన ఏర్పాట్లు పూర్తి చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్లోని శ్రీ సమ్మక్క%--%సారలమ్మ ఆలయ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్తో కలిసి జాతర ఏర్పాట్లు, నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం దేవాదాయ, రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్య, విద్యుత్, ఆర్టీసీ, పంచాయతీరాజ్, ఆర్అండ్బి, సాగునీటి పారుదల, ఎక్సైజ్, అగ్నిమాపక తదితర శాఖల అధికారులతో జాతర ఏర్పాట్లపై సమగ్రంగా చర్చించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ు అగ్రంపహాడ్ సమ్మక్క%--%సారలమ్మ జాతరకు లక్షలాది భక్తులు తరలివస్తారని, అందువల్ల ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. వాహనాల పార్కింగ్ సమస్య తలెత్తకుండా తగిన స్థలాలను గుర్తించాలని, అవసరమైతే చుట్టుపక్కల రైతులతో మాట్లాడి పార్కింగ్ సదుపాయాలు కల్పించి వారికి రూ.5 వేల పరిహారం అందించాలని తెలిపారు. జాతరకు వచ్చే రహదారుల్లో మూలమలుపులు ఎక్కువగా ఉన్నందున ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. భక్తులు స్నానాలు చేసే ఎస్సారెస్పీ కెనాల్లో తగిన నీరు ఉండేలా, అలాగే అగ్రంపహాడ్ చెరువు వద్ద కూడా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సాగునీటి పారుదల శాఖను కోరారు. తాగునీటి సౌకర్యాలు మెరుగ్గా కల్పించాలని మిషన్ భగీరథ అధికారులకు, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. రోడ్ల వెంట విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, అదనపు పోల్స్ ఏర్పాటు చేసి లైటింగ్ చేయాలని చెప్పారు. రోడ్లకు ఇరువైపులా జంగిల్ క్లియరెన్స్ చేయించాలని, అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉంచాలని తెలిపారు. గుడుంబా నియంత్రణకు పోలీస్, ఎక్సైజ్ శాఖలు సంయుక్తంగా చర్యలు చేపట్టాలని, ఆలయ ప్రాంగణంలో పటిష్ట క్యూలైన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని చెప్పారు. జాతర ఏర్పాట్లపై వచ్చే నెల 20న మరోసారి సమీక్ష నిర్వహిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ు అగ్రంపహాడ్ సమ్మక్క%--%సారలమ్మ జాతర జిల్లాలోనే అతిపెద్ద జాతరగా పేర్కొంటూ, సుమారు 10 నుంచి 12 లక్షల మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకుంటారని అన్నారు. ఇక్కడ దర్శనం అనంతరం మేడారానికి భక్తులు తరలివెళ్తారని చెప్పారు. లక్షలాది మంది భక్తులు వచ్చే నేపథ్యంలో అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. జాతర ఏర్పాట్లు, నిర్వహణపై మరోసారి సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ఆలయ ఈవో నాగేశ్వర్ రావు మాట్లాడుతూ ు జాతర నిర్వహణకు దేవాదాయ శాఖ తరపున అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని తెలిపారు. గతంలో 50 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, ఈ జాతరకు 100 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో పరకాల ఆర్డీఓ డాక్టర్ కన్నం నారాయణ, పరకాల ఏసీపీ సతీష్ బాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, విద్యుత్ శాఖ ఎస్ఈ మధుసూదన్, పంచాయతీరాజ్ ఈఈ ఆత్మారామ్, ఆర్టీసీ డీఎం దరంసింగ్, తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, అగ్రంపహాడ్, అక్కంపేట, చౌళ్లపల్లి సర్పంచులు మహేందర్, సాంబయ్య, రాజేశ్వరరావు, వివిధ గ్రామాల ప్రజలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కోర్టుకు ఐబొమ్మ రవి కస్టడీ రిపోర్టు

డాలర్ల రూపంలో మూవీ ప్రింట్లకు చెల్లింపులు

**హైదరాబాద్,డిసెంబర్31(జై భీమ్ న్యూస్):**

ఐబొమ్మ రవి కస్టడీ రిపోర్టును పోలీసులు బుధవారం కోర్టుకు సమర్పించారు. అందులో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. రెండు రకాలుగా సినిమా ప్రింట్ను రవి కొనుగోలు చేశారు. నార్మల్ ప్రింట్కు 100 డాలర్లు, హెచ్డీ ప్రింట్కు 200 డాలర్లు చెల్లించాడు. అతడికి సంబంధించిన ఏడు ఖాతాలను పోలీసులు గుర్తించారు. వాటిలో రూ.13.40 కోట్ల నగదు ఉన్నట్లు పోలీసులు కనుగొన్నారు. బెట్టింగ్ యాడ్ల ద్వారా రూ.1.78 కోట్లు కూడబెట్టినట్లు గుర్తించారు. ఇక ఐబొమ్మ రవి సోదరి చంద్రికకు రూ. 90 లక్షల నగదు పంపినట్లు పోలీసులు అతడి ద్వారా తెలుసుకున్నారు. అయితే ఈ నగదు లావాదేవీలన్నీ ఐబొమ్మ రవి డాలర్ల రూపంలోనే చేసినట్లు గుర్తించారు. ఇక రాకేష్ అనే వ్యక్తి ద్వారా ట్రేడ్ మార్క్ లైసెన్స్, బెట్టింగ్, పైరసీ ద్వారా వచ్చిన నగదుతో రవి జల్సాలు చేసినట్లు పోలీసులు కనుగొన్నారు. హైదరాబాద్ కూకట్పల్లిలోనే రవి ఆఫీస్ నడిపినట్లు కస్టడీ రిపోర్టులో పోలీసులు స్పష్టం చేశారు. దాదాపు 12 రోజుల కస్టడీ అనంతరం మంగళవారం అతడిని జైలుకు పోలీసులు తరలించారు. ఈ కస్టడీలో ఐ బొమ్మ రవి కీలక అంశాలు వెల్లడించారు. వాటిని తమ కస్టడీ రిపోర్టులో పొందుపరిచిన అంశాలను కోర్టుకు పోలీసులు అందజేశారు. ఈ మొత్తంలో దాదాపు రూ. 10 కోట్లు విలాసవంతంగా గడపడానికి ఖర్చు చేశాడు. హ్గై÷ పబ్లు, ్గ÷వ్ స్టార్ హోటళ్లలోనే బస చేయడం ద్వారా లగ్జరీ లైఫ్ ఎంజాయి చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడించారు. ప్రస్తుతం రవి అకౌంట్లో రూ. 3 కోట్ల నగదును పోలీసులు ఫ్రీజ్ చేసిన సంగతి తెలిసిందే.

# కాంగ్రెస్ ముక్త భారత్ కోసం కృషి

మా తదుపరి లక్ష్యం తెలంగాణయే: బండి

**హైదరాబాద్,డిసెంబర్31(జై భీమ్ న్యూస్):**

బెంగాల్, తమిళనాడు ఎన్నికల తరువాత బీజేపీ జాతీయ నాయకత్వం తెలంగాణపైనే దృష్టి సారించబోతుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. ఈసారి తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీ గెలుపుతో 'కాంగ్రెస్ ముక్త్ భారత్' లక్ష్యాన్ని సంపూర్ణం చేస్తామన్నారు. ఈరోజు కరీంనగర్ లో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో బీజేపీ నాయకులను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడారు. బీజేపీ కార్యకర్తల త్యాగాలు, పోరాటాలతో కమ్యూనిస్టు కంచుకోట కేరళ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ విజయ ఢంకా మోగించిందని గుర్తు చేశారు. బెంగాల్లో బీజేపీ కార్యకర్తల ఇళ్లను ధ్వంసం చేస్తున్నా, మహిళా మోర్చా కార్యకర్తలపై అత్యాచారం చేసినా వెనకంజ వేయకుండా అక్కడి ప్రభుత్వంపై బీజేపీ పోరాటం చేస్తోందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు బెంగాల్ ప్రభుత్వం వెన్నులో వణుకు పుట్టిస్తున్నారని చెప్పారు. హైకమాండ్ దృష్టి అంతా తెలంగాణపైనే ఉందని.. త్వరలో కేంద్రీకృతం చేయబోతోందని స్పష్టం చేశారు. బీజేపీ అధికారంలోకి రావడాన్ని ఎవరూ ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు.

# 2025లో ఏసీబీ దూకుడు 199 కేసులు, 273 మంది అరెస్ట్

2025లో తెలంగాణ ఏసీబీ 199 అవినీతి కేసులు నమోదు

మొత్తం 273 మంది అరెస్ట్, వీరిలో 176 మంది ప్రభుత్వ ఉద్యోగులు

అక్రమాస్తుల కేసుల్లో రూ. 96.13 కోట్ల విలువైన ఆస్తుల గుర్తింపు

ఫిర్యాదుల కోసం క్యూఆర్ కోడ్ ఆధారిత వ్యవస్థను ప్రారంభించిన ఏసీబీ

ఏడాది మొత్తం మీద 157 ట్రాప్ కేసులు నమోదు


**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణలో అవినీతిపై యాంటీ కరప్షన్ బ్యూరో (ఏసీబీ) ఉక్కుపాదం మోపింది. 2025 సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 199 అవినీతి కేసులు నమోదు చేసి, 273 మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు ఏసీబీ డైరెక్టర్ జనరల్ చారు సిన్హా బుధవారం వెల్లడించారు. ఈ ఏడాది ఏసీబీ పనితీరుపై విడుదల చేసిన వార్షిక నివేదికలో కీలక వివరాలను ఆమె పంచుకున్నారు. నివేదిక ప్రకారం, 2025లో నమోదైన మొత్తం 199 కేసులలో 157 ట్రాప్ కేసులు ఉన్నాయి. లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్గా పట్టుబడిన ఈ కేసుల్లో 176 మంది ప్రభుత్వ ఉద్యోగులతో సహా మొత్తం 224 మంది నిందితులను అరెస్ట్ చేశారు. వీటితో పాటు, ప్రభుత్వ అధికారులు ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలపై 15 కేసులు, ప్రభుత్వ ఉద్యోగులు నేరపూరిత ప్రవర్తనకు పాల్పడినందుకు మరో 26 కేసులు నమోదు చేశారు. ఈ కేసుల్లో 34 మందిని అరెస్ట్ చేసినట్లు డీజీ తెలిపారు. ఈ ఏడాది 15 అక్రమాస్తుల కేసుల్లో సుమారు రూ. 96.13 కోట్ల విలువైన ఆస్తులను గుర్తించినట్లు చారు సిన్హా వివరించారు. అలాగే, 157 ట్రాప్ కేసుల్లో నిందితుల నుంచి మొత్తం రూ. 57.17 లక్షల లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నామని, అందులో రూ. 35.89 లక్షలను ఫిర్యాదుదారులకు తిరిగి అందజేశామని పేర్కొన్నారు. కేసుల దర్యాప్తు అనంతరం, నిందితులపై ప్రాసిక్యూషన్కు అనుమతి కోరుతూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా, 115 కేసుల్లో అనుమతులు లభించాయని, వాటిలో చార్జిషీట్లు దాఖలు చేశామని చెప్పారు. కేసుల నమోదుతో పాటు నివారణ చర్యలపై కూడా ఏసీబీ ద ృష్టి సారించింది. ఇందులో భాగంగా అవినీతి ఆరోపణలపై 26 సాధారణ విచారణలు (రెగ్యులర్ ఎంక్వైరీలు) జరిపింది. అలాగే సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలు, ఆర్టీఏ చెక్పోస్టులు, సంక్షేమ హాస్టళ్లు వంటి 54 కార్యాలయాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. సిబ్బంది నైపుణ్యాన్ని పెంచేందుకు ఈ ఏడాది ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు డీజీ తెలిపారు. 73 మంది అధికారులకు నిందితుల ప్రొఫైల్స్ తయారుచేయడం, నిఘా పద్ధతులు, బినామీ లావాదేవీల (నిషేధ) చట్టం, ఆర్థిక లావాదేవీలపై దర్యాప్తు, డిజిటల్ ఆధారాల సేకరణ, ట్రాప్ మరియు అక్రమాస్తుల కేసుల చట్టపరమైన అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు వివరించారు. అవినీతిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు డిసెంబర్ 3 నుంచి 9 వరకు 'అవినీతి నిరోధక వారోత్సవాలు' నిర్వహించామని చారు సిన్హా తెలిపారు. ఈ సందరరేగా మారుమూల ప్రాంతాల ప్రజలు కూడా సులభంగా, సురక్షితంగా, మధ్యవర్తులు లేకుండా ఫిర్యాదు చేసేందుకు వీలుగా 'క్యూఆర్ కోడ్' ఆధారిత ఫిర్యాదుల వ్యవస్థను ప్రారంభించారు. కరపత్రాలు, పోస్టర్ల పంపిణీతో పాటు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి అవగాహన కల్పించారు. ప్రజలు అవినీతికి సంబంధించిన సమాచారాన్ని టోల్-ఫ్రీ నంబర్ 1064 లేదా వాట్సాప్ నంబర్ 9440446106 ద్వారా అందించవచ్చని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని ఏసీబీ స్పష్టం చేసింది.

# శీతాకాలపు పార్టీలు కడుపు సమస్యలకు కారణమవుతాయి

**గ్యాస్ట్రో కేసులలో 25 శాతం పెరుగుదల**

**బెంగళూరు జై భీమ్ న్యూస్:**



ప్రతి సంవత్సరం శీతాకాలపు పండుగ సమయంలో, బెంగళూరు మెడికేర్ ఆసుపత్రులలో కడుపు సంబంధిత (గ్యాస్ట్రో) అవుట్ పేషెంట్ విభాగం ( ఓ పి డి ) మరియు అత్యవసర కేసులలో 20%--%25 శాతం పెరుగుదల కనిపిస్తుంది. ఈ ధోరణి ముఖ్యంగా డిసెంబర్ నుండి జనవరి మధ్య వరకు పెరుగుతుంది. వైద్యులు ఈ పరిస్థితిని "వింటర్ పార్టీ సిండ్రోమ్" అని పిలుస్తారు. కరా?టక అంతర్గత గణాంకాల ప్రకారం, 18 నుండి 45 సంవత్సరాల వయస్సు గల వ్యక్తులు ఆమ్లత్వం, గ్యాస్ట్రిటిస్ మరియు యాసిడ్ రిఫ్లక్స్ కేసులలో దాదాపు 60శాతం ఉన్నారు. ఇందులో, 55శాతం మంది పురుషులు మరియు 45శాతం మంది మహిళలు. రాత్రి ఆలస్యంగా ఎక్కువ ఆహారం తినడం, నూనె లేదా చక్కెర కలిగిన ఆహారాలు తినడం వల్ల తీవ్రమైన కడుపు నొప్పి, ఆమ్లత్వం మరియు మరుసటి రోజు ఉబ్బరం వస్తుంది. మరో తీవ్రమైన సమస్య ఏమిటంటే ఆల్కహాల్ వల్ల కలిగే ప్యాంక్రియాటైటిస్ (ప్యాంక్రియాస్ వాపు). సంవత్సరాంతపు పార్టీలలో కనిపించే అన్ని తీవ్రమైన ప్యాంక్రియాటైటిస్ కేసులలో దాదాపు 30శాతం మద్యం వల్ల సంభవిస్తాయి. ఒక్కసారి అతిగా తాగడం వల్ల కూడా క్లోమం తీవ్ర నష్టం జరుగుతుంది – ముఖ్యంగా కొవ్వు కాలేయం, పిత్తాశయంలో రాళ్ళు లేదా గతంలో ప్యాంక్రియాటైటిస్ చరిత్ర ఉన్నవారిలో. అలాంటి రోగులు కడుపు నుండి వీపు వరకు తీవ్రమైన నొప్పి, వాంతులు మరియు తినలేకపోవడం వంటి సమస్యలను అనుభవించవచ్చు. శీతాకాలంలో జీర?క్రియ మందగిస్తుంది. గ్యాస్ట్రిక్ చలనశీలత దాదాపు 15శాతం తగ్గుతుంది, దీని వలన కడుపులో భారమైన అనుభూతి కలుగుతుంది. దీనితో పాటు, శీతాకాలంలో వైరల్ ఇన్ఫెక్షన్ల ప్రమాదం కూడా పెరుగుతుంది, ఇది విరేచనాలు, కడుపు నొప్పి మరియు వాంతికి కారణమవుతుంది.

వైద్యుల సలహా

మెడికేర్ హాస్పిటల్స్‌లోని వైద్యులు సాధారణ జాగ్రత్తలను పాటించమని సలహా ఇస్తారు

- ✓ తక్కువ భోజనం తినడం
- ✓ చక్కెర పానీయాలతో మద్యం కలపకూడదు
- ✓ పుష్కలంగా నీరు త్రాగాలి
- ✓ భోజనం మరియు నిద్ర మధ్య కనీసం 2 గంటల అంతరం ఉంచుకోవాలి

జీర? సమస్యల చరిత్ర ఉన్నవారు ముఖ్యంగా జాగ్రత్తగా ఉండాలి.

వైద్యుల అభిప్రాయం

"ఈ శీతాకాలంలో మనం చూస్తున్న కేసుల్లో ఎక్కువ భాగం 20%--%40 ఏళ్ల వయస్సులోనే ఉన్నాయి. సమయానికి తినకపోవడం మరియు రాత్రి ఆలస్యంగా పార్టీలు చేసుకోవడం ఇదే ప్రధాన కారణం. భోజన సమయాలను 2%--%3 గంటలు వాయిదా వేయడం వల్ల శరీరం సర్దుబాటు చేసుకోలేకపోవడంతో ఆమ్లత్వం మరియు ఉబ్బరం వస్తుంది. చక్కెర పానీయాలతో మద్యం సేవించడం వల్ల సమస్య మరింత పెరుగుతుంది. యువ ఉద్యోగులు మరియు విద్యార్థులు నిద్ర, నీరు తీసుకోవడం మరియు ఆహారం విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి." అని డాక్టర్ సాగర్ జి, కన్సల్టెంట్ మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, మెడికవర్ హాస్పిటల్స్, బెంగళూరు తెలిపారు.

# ప్రేమ పెళ్లిళ్లు 'స్టాక్ మార్కెట్' లాంటివి

**మద్రాస్ హైకోర్టు కీలక వ్యాఖ్యలు!**
**ప్రేమ వివాహాల్లో ఒడిదుడుకులు సహజమన్న హైకోర్టు ధర్మాసనం**
**తమను కాదని వెళ్లిన కూతురి కోసం కోర్టుకెక్కిన వ ృద్ధ తల్లిదండ్రులు**
**యువతి మేజర్ అయినందున ఆమె నిర?యంలో జోక్యం చేసుకోలేమని స్పష్టీకరణ**
**పిల్లల మనోభావాలను తల్లిదండ్రులు కూడా అర్థం చేసుకోవాలని సూచన**

**హైదరాబాద్ జై భీమ్ న్యూస్**

ప్రేమ వివాహాలపై మద్రాస్ హైకోర్టులోని మదురై బెంచ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ప్రేమ పెళ్లిళ్లు 'స్టాక్ మార్కెట్' లాంటివని, వాటిలో లాభనష్టాలు, ఒడిదుడుకులు సర్వసాధారణమని న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు. తిరుచ్చికి చెందిన ఓ నర్సు అద ృశ్యంపై దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్‌ను విచారిస్తున్న సందర్భంగా జస్టిస్ వేలుమురుగన్, జస్టిస్ జ్యోతిరామన్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. చెన్నైలోని ఓ ప్రముఖ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్న యువతి గత నెలలో అకస్మాత్తుగా అద ృశ్యమైంది. తన కుమార్తె కిడ్నాప్‌కు గురైందని అనుమానిస్తూ ఆమె తండ్రి కరుప్పన్నన్ హైకోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరైన సదరు యువతి.. తనను ఎవరూ కిడ్నాప్ చేయలేదని, తనతో పాటు పనిచేస్తున్న పశ్చిమ బెంగాల్‌కు చెందిన వ్యక్తిని ఇష్టపడి వివాహం చేసుకున్నానని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా న్యాయమూర్తులు యువతికి పలు సూచనలు చేశారు. "తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుకుని ప్రయోజకులు కావాలని కోరుకుంటారు. మీకు నచ్చిన వ్యక్తితో వెళ్లడం మీ వ్యక్తిగత హక్కు అయినప్పటికీ, కన్నవారి మనోభావాలను గౌరవించాలి. చదువుకున్న మీరు ఈ విషయాన్ని వారికి ముందే చెప్పి ఒప్పించాల్సింది" అని పేర్కొన్నారు. అదే సమయంలో ప్రస్తుత కాలంలో తల్లిదండ్రులు కూడా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పిల్లల ఇష్టాలను అర్థం చేసుకోవాలని సూచించారు. తమను చూసే దిక్కు లేదని, వ ృద్ధాప్యంలో తమ పరిస్థితి ఏంటని యువతి తల్లిదండ్రులు కోర్టులో కన్నీరుమున్నీరయ్యారు. అయితే, ఆ యువతి మేజర్ అని, చట్టబద్ధంగా పెళ్లి చేసుకున్నందున ఆమె నిర?యంలో తాము జోక్యం చేసుకోలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. భర్తతో వెళ్లేందుకు యువతికి అనుమతినిస్తూ కేసును మూసివేసింది.

# అటెన్షన్ ఆదాయం మాయలో గీత దాటిపోతున్న ఇన్‌ఫ్లూయన్సర్స్

**హైదరాబాద్ జై భీమ్ న్యూస్**

సోషల్ మీడియా ప్రభావం పెరిగిన తర్వాత 'ఇన్‌ఫ్లుయెన్సర్' సంస్కృతి వేగంగా విస్తరించింది. కానీ కొంత మమంది భావ ప్రకటనా స్వేఛను ఆసరాగా చేసుకుని కొందరు బాధ్యతారహితంగా వ్యవహరిస్తుండటం సమాజానికి ఆందోళన కలిగించే విషయంగా మారుతోంది. భారత రాజ్యాంగం మనకు భావ ప్రకటనా స్వేఛను కల్పించింది, కానీ అది పరిమితులు లేనిది కాదు. ఒక ఇన్‌ఫ్లుయెన్సర్‌కు లక్షలాది మంది ఫాలోవర్లు ఉన్నప్పుడు, వారు మాట్లాడే ప్రతి మాట సమాజంపై, ముఖ్యంగా యువతపై బలమైన ముద్ర వేస్తుంది. కేవలం వ్యూస్ కోసం, సంచలనం కోసం దేశ ప్రతిష్టను దిగజార్చడం లేదా మతపరమైన మనోభావాలను గాయపరచడం చేస్తున్నారు. సమాజాన్ని కించ పరుస్తున్నారు.

**విలువల కంటే క్లిక్ బేట్ కే ప్రాధాన్యత:**

ప్రస్తుతం సోషల్ మీడియాలో అటెన్షన్ ఎకానమీ నడుస్తోంది. అంటే ఎవరికైతే ఎక్కువ అటెన్షన్ వస్తుందో వారికి అంత ఆదాయం వస్తుంది. ఈ క్రమంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం, దేవుళ్లను కించపరచడం లేదా వ్యవస్థలను తప్పు పట్టడం , వావి వరుసలు లేని జోకుల ద్వారా త్వరగా పాపులారిటీ




సంపాదించవచ్చని కొందరు భావిస్తున్నారు. ఈ షార్ట్ కట్ పద్ధతి వల్ల సమాజానికి తప్పుడు సంకేతాలు వెళు తున్నాయి. విద్వేషం పెరగడమే కాకుండా, తప్పుడు సమాచారం వేగంగా వ్యాపిస్తోంది. బాధ్యతాయుతమైన ఇన్‌ఫ్లుయెన్సర్లు సమాజానికి దిశానిర్దేశం చేయాలి కానీ, దారి తప్పించకూడదు.

**చట్టాలు వర్తిస్తాయి !**

సోషల్ మీడియా అంటే చట్టాలకు అతీతమైన ప్రపంచం కాదు. ఐటి చట్టం , కొత్తగా వస్తున్న డిజిటల్ మీడియా నిబంధనల ప్రకారం.. దేశ సార్వభౌమాధికారానికి, ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఇటీవల కాలంలో చాలా మంది ఇన్‌ఫ్లుయెన్సర్లు కోర్టు మెట్లు ఎక్కడం, వారి అకౌంట్లు డిలీట్ అవ్వడం మనం చూస్తున్నాం. వ్యక్తిగత ఎదుగుదల కోరుకోవడంలో తప్పు లేదు కానీ, అది సమాజ క్షేమానికి వ్యతిరేకంగా ఉండకూడదు. నా అన్వేషణ..అన్వేష్ ఒక్కడే కాదు.. చాలా మంది ఉన్నారు.

**వీక్షకుల బాధ్యత కూడా ముఖ్యం**

ఇన్‌ఫ్లుయెన్సర్ల దారి తప్పడానికి వీక్షకులు ఇచ్చే ప్రోత్సాహం కూడా ఒక కారణం. వివాదాస్పద కంటెంట్‌ను చూసినా, షేర్ చేసినా వారికి మరింత బలం చేకూరుతుంది. సమాజానికి మేలు చేసే, జ్ఞానాన్ని పంచే వ్యక్తులను ఆదరించడం ,తప్పుడు దారిలో నడిపించే వారిని డిజిటల్ బాయ్ కాట్ ద్వారా తిరస్కరించాలి. అలా చేస్తే సోషల్ మీడియాలో ఒక ఆరోగ్యకరమైన వాతావరణాన్ని తీసుకురాగలం. ప్రతి ఇన్‌ఫ్లుయెన్సర్ తన కెమెరా ముందు మాట్లాడే ముందు, తన మాట లక్షలాది ఇళ్లలోకి చేరుతుందనే కనీస సామాజిక బాధ్యతను గుర్తించాల్సి ఉంది. సోషల్ మీడియా యుగంలో విలువల్ని కాపాడుకోవడం చాలా కష్టం. కానీ అదే కారణంతో అన్నీ తెంపేసుకుని రోడ్డు మీద పడిపోకూడదు.

# నగరంలో మొదలైన తనిఖీలు

**డ్రంకెన్ డ్రైవ్‌పై కఠిన చర్యలు తప్పవన్న సిపి**

**హైదరాబాద్,డిసెంబర్31(జై భీమ్ న్యూస్):**

నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో నగరంలో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఫ్లై ఓవర్లు మూసేసారు. ఎక్కడిక్కడ తనిఖీలు మొదలు పెట్టారు. సాయంత్రం నుంచే పోలీసులు వాహనాలను చెక్ చేయడం ప్రారంభించారు. ఈ క్రమంలో నగర వాసులకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ కఠిన హెచ్చరికలు జారీ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారి పట్ల ఏమాత్రం ఉపేక్షించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ మరియు రోడ్డు ప్రమాదాల నివారణెళి ధ్యేయంగా పోలీసులు ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేశారు.ఈ సందర్భంగా పలు కీలక ప్రకటనలు చేశాడు. రాత్రి నగరం అంతటా 120కి పైగా కీలక పాయింట్లలో ప్రత్యేక డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించబోతున్నట్లు తెలిపాడు. ఈ తనిఖీలు కేవలం ఈ రోజుకే పరిమితం కాకుండా జనవరి మొదటి వారం అంతా కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. తనిఖీల్లో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడితే భారీ జరిమానా విధించడంతో పాటు, వాహనాన్ని సీజ్ చేస్తామని, అలాగే కోర్టు ద్వారా జైలు శిక్ష మరియు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసే పక్రియను చేపడతామని హెచ్చరించారు. కేవలం డ్రంక్ అండ్ డ్రైవ్ మాత్రమే కాకుండా అతివేగంగా వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్ చేయడం, బహిరంగ ప్రదేశాల్లో నలుగురికి ఇబ్బంది కలిగించేలా న్యూసెన్స్ చేయడం వంటి పనులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు తెలిపారు. మద్యం సేవించిన వారు బాధ్యతాయుతంగా వ్యవహరించి, స్వయంగా డ్రైవింగ్ చేయకుండా క్యాబ్ సేవలను లేదా డ్రైవర్లను ఆశ్రయించాలని సూచించారు. కొత్త సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో కలిసి క్షేమంగా, సంతోషంగా జరుపుకోవాలని పోలీస్ యంత్రాంగం కోరింది.

# జర్నలిస్టు అక్రిడేషన్ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

**హాన్స్ ఇండియా న్యూస్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ**




**హన్మకొండ, 31 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

వరంగల్, హన్మకొండ జిల్లాల పరిధిలోని జర్నలిస్టులు బుధవారం హన్మకొండ సుబేదారిలో ఉన్న ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు అక్రిడేషన్ కార్డు సమస్యపై తమ వినతిపత్రాన్ని గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజుకి అందజేశారు. అక్రిడేషన్ నిబంధనల వల్ల జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే సానుకూలంగా విన్నారని, ఈ అంశాన్ని అసెంబ్లీ వేదికగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద ృష్టికి తీసుకెళ్లాలని కోరినట్లు మీడియా ప్రతినిధులు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకునేలా ప్రభుత్వంతో చర్చిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు సమాచారం. అనంతరం హాన్స్ ఇండియా న్యూస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మీడియా ప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హన్మకొండ జిల్లాల జర్నలిస్టు సంఘం సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఏసీబీ దూకుడు

**2025లో 199 కేసులు నమోదు**



:2:

The Anti-Corruption Bureau observed Anti-Corruption Week from 03.12.2025 to 09.12.2025. During the week, **to create awareness and report corruption easily to the Anti-Corruption Burau, Ms. Charu Sinha, IPS, Director General, ACB, TG, Hyderabad launched the QR Code complaint system**, which is citizen friendly initiate specially designed to help the people living in far-flung and remote areas to register complaints quickly, securely and without any intermediaries.

In addition to the above, Burau organised various awareness activities and programmes like releasing of Pamphlets/Posters, conducting of Essay Writing Competitions to students and distribution of prizes to the winners, organising rallies in various districts by involving the public.

**Call Phone Number-1064 (Toll Free Number)**

In case of demand of bribe by any Public Servant, the public are requested to contact Toll Free Number of the Anti-Corruption Bureau, i.e. 1064. The ACB, Telangana can also be contacted through social media platforms i.e., Whatsapp (9440446106), Facebook (Telangana ACB), X/formerly twitter (@TelanganaACB). Complaint can also be lodged in person by visiting Range Offices of the ACB at City Range-I, City Range-II, Ranga Reddy, Mahabunagar, Nalgonda, Nizamabad, Medak, Warangal, Khammam, Karimnagar and Adilabad Ranges, besides the Head office at Hyderabad for taking action as per law. The name and details of the victim/complainant will be kept secret.

31/12/25
Director General,
Anti-Corruption Bureau,
Telangana, Hyderabad.

మొత్తం 273 మంది నిందితులు అరెస్ట్.157 ట్రాప్ కేసుల్లో 224 మంది అరెస్ట్, వీరిలో 176 మంది ప్రభుత్వ ఉద్యోగులు15 అక్రమ ఆస్తుల కేసుల్లో రూ.96.13 కోట్లు వెలికి తీసిన ఏసీబీ.54 ఆకస్మిక తనిఖీలు, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు, ర్ టీ ఏ. చెక్ పోస్టులపై దాడులు.115 మందిపై కేసులు పెట్టేందుకు ప్రభుత్వ అనుమతులు.2025లో ట్రాప్ కేసుల్లో రూ.57.17 లక్షలు స్వాధీనం.బాధితులకు రూ.35.89 లక్షలు తిరిగి చెల్లింపు.డిసెంబర్ 3 నుంచి 9 వరకు అవినీతి నిరోధక వారోత్సవాలు.ఏసీబీ డైరెక్టర్ జనరల్ చారు సిన్హా ఐపీఎస్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు.అవినీతి ఫిర్యాదుల కోసం %ు=% కోడ్ కంప్లైంట్ సిస్టమ్ ప్రారంభం.దూర ప్రాంతాల ప్రజలకు సులభంగా ఫిర్యాదు చేసే అవకాశం.లంచం డిమాండ్ చేస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు కాల్ చేయాలి.వాట్సాప్ నెంబర్: 9440446106, ఫేస్‌బుక్, ఎక్స్ (ట్విట్టర్) ద్వారా కూడా ఫిర్యాదు అవకాశం.ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం

– ఏసీబీ డీజీ చారు సిన్హా

# కాశ్మీర్‌లో మంచుదుప్పటి

శ్రీనగర్,డిసెంబర్31(జై భీమ్ న్యూస్): జమ్ముకశ్మీర్ లోని కశ్మీర్ లోయ లో మంచు దుప్పటి పరుచుకుంది. కశ్మీర్ వ్యాలీలోని ప్రసిద్ధ టూరిస్ట్ స్పాట్ అయిన సోనామార్గ్‌లో తెల్లటి దూది వెదజల్లినట్టుగా మంచు పరుచుకున్నది. దాంతో కశ్మీర్ వ్యాలీ పరిసరాలన్నీ అందంగా, ఆహ్లాదకరంగా, అద్భుతంగా కనిపిస్తున్నాయి. ఆ సుందర దృశ్యాలను టూరిస్టులకు కనువిందు చేస్తున్నాయి. కశ్మీర్ వ్యాలీలో పగటి ఉష్ణోగ్రతలు పడిపోవడంతో గత కొన్ని రోజుల నుంచి మంచు విపరీతంగా కురుస్తున్నది. సన్నని దూది పింజాల్లా రాలుతున్న మంచును యాత్రికులు తెగ ఎంజాయ్ చేస్తున్నారు. కశ్మీర్ వ్యాలీ పరిసరాలన్నీ తెల్లని మంచు పరుచుకోవడంతో అక్కడి వాతావరణం ఆహ్లాదకరంగా మారింది. ఆ మంచు దృశ్యాలను సోషల్ మీడియాలో పలువురు పర్యాటకులు పంచుకున్నారు.

# హిందూ జంటలు కనీసం ఇద్దరిని కనాలి

**అసోం సిఎం హిమంత్ బిశ్వ శర్మ పిలుపు**

**గౌహతి,డిసెంబర్31(జై భీమ్ న్యూస్):**

జనాభా పెరుగుదలకు యువత ఆలోచన చేయాలని అస్సాం ముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నేత హిమాంత బిశ్వశర్మ సంతానం మరోసారి కామెంట్స్ చేశారు. అస్సాంలోని హిందూ జంటలు ఒక్క సంతానంతో ఆపవద్దని, కనీసం ఇద్దరినైనా కనాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో హిందువుల జననాల రేటు ఆందోళనకర రీతిలో తగ్గిపోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. మైనారిటీ డామినేట్ ఏరియాలతో పోల్చి చూస్తే ఇతర ప్రాంతాల్లో జననాల రేటు తక్కువగా ఉన్నదని అన్నారు. తాజాగా మీడియాతో మాట్లాడిన ఆయన.. మైనారిటీ డామినేటెడ్ ఏరియాల్లో జననాల నిష్పత్తి ఎక్కువగా ఉన్నదని అస్సాం సీఎం చెప్పారు. అదే సమయంలో హిందువుల్లో జననాల రేటు వేగంగా తగ్గిపోతోందని అన్నారు. అందుకే పిల్లలను కనడం ఒక్కరితో ఆపవద్దని హిందూ జంటలను కోరారు. కనీసం ఇద్దరినీ కనాలని, వీలైతే ముగ్గురిని కన్నా మంచిదేనని ఆయన వ్యాఖ్యానించారు. అదే సమయంలో మైనారిటీలు ఏడు, ఎనిమిది మంది పిల్లలను కనడం ఆపేయాలని సూచించారు.

# హన్మకొండ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

**ప్రజాసేవలో రాజీపడేది లేదు**
**ప్రతి అభివృద్ధికి ఆధారాలతో కూడిన లెక్కలు చూపిస్తున్నాం**
**పదవులు వస్తుంటాయి పోతుంటాయి ప్రజల మన్ననలే చిలకాలం నిలుస్తాయి**
**ఆదరించిన ప్రజలను ఆదుకొని తీరుతా**
**జిల్లా ప్రజలకు నూతన ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాయిని**

**హన్మకొండ జై భీమ్ న్యూస్:-**

నూతన ఆంగ్ల సంవత్సరం సందరరేగా హనుమకొండ జిల్లా, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నూతన ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు తెలిపారు. 2025 సంవత్సరం జిల్లావ్యాప్తంగా అభివ ృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు కీలకంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. గత ఏడాది కాలంలో నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల అభివ ృద్ధిపై ప్రత్యేక ద ృష్టి సారించామని ఎమ్మెల్యే తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటు వంటి పనులు వేగంగా పూర్తయ్యాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల్లో మౌలిక వసతుల పెంపుతో విద్యా%--%వైద్య సేవలు మరింత బలోపేతమయ్యాయని వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన నూతన సంక్షేమ పథకాలు పేదలు, మహిళలు, బలహీన వర్గాలకు నేరుగా లాభం చేకూర్చాయని ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పథకాల ఫలాలు అందేలా పారదర్శకంగా అమలు చేశామని, ప్రజా ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేశామని పేర్కొన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు పెంచే కార్యక్రమాలు, స్వయం ఉపాధి ప్రోత్సాహక చర్యలు కూడా విస్త ృతంగా కొనసాగాయని తెలిపారు. 2025 సంవత్సరానికి గాను వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు, రూ.28 కోట్లతో పాలిటెక్నికల్ కళాశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన, రూ.21 కోట్లతో ఏటిసి సెంటర్ ప్రారంభం, రూ.1.50 కోట్లతో ఇండోర్ స్టేడియం మౌలిక వసతుల అభివ ృద్ధి, రూ.5 కోట్లతో %ాణుూజ% మరియు అడ్మిన్ భవన నిర్మాణానికి నిధుల కేటాయింపు జరిగిందని తెలిపారు. అదేవిధంగా 592 రెండు పడకల ఇళ్లను అర్హులకు పంపిణీ చేయగా, 2000 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని చెప్పారు. అకాల వర్షాలతో దెబ్బతిన్న ఇళ్లకు రూ.15,000 చొప్పున ఆర్థిక సహాయం, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున రేషన్ పంపిణీ చేశామని వివరించారు. ఎమ్మెల్యే గారి ప్రత్యేక చొరవతో వివిధ ప్రైవేట్ సంస్థల ద్వారా వరద బాధితులకు అదనపు సహాయం అందించామని తెలిపారు. ఆరోగ్యం, క్రీడా రంగాన్ని ప్రోత్సహిస్తూ హాఫ్ మారథాన్ నిర్వహించామని, మైనారిటీ కమ్యూనిటీ మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశామని పేర్కొన్నారు. క్రిస్టియన్, ముస్లిం మతస్థులకు దాదాపు 6 ఎకరాల స్మశాన వాటిక స్థలాలను అందించామని తెలిపారు.



వైద్య ఆరోగ్య సేవల కింద 573 మందికి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.2,32,42,500 విలువైన చెక్కులు, 63 మందికి ఎల్ వోసి ద్వారా రూ.1.57 కోట్ల లెటర్లను అందజేశామని వెల్లడించారు. నియోజకవర్గంలోని నాగేంద్ర నగర్, సుజిత్ నగర్, ఇందిరమ్మ కాలనీ స్లమ్స్‌ను ప్రత్యేక ద ృష్టితో అభివ ృద్ధి చేశామని, వివిధ కుల సంఘాలకు ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి భూ కేటాయింపు పూర్తి చేశామని అన్నారు.నూతన సంవత్సరం వేడుకలను ప్రజలు ఆనందంగా, బాధ్యతతో జరుపుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, రహదారి భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. అనుమతి లేని బాణాసంచా వాడకాన్ని నివారించాలని, రాత్రి వేళల్లో శబ్ద కాలుష్యం తగ్గించేలా సహకరించాలని తెలిపారు. మహిళలు, పిల్లల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పోలీసు మరియు మున్సిపల్ అధికారుల సూచనలను ప్రజలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, సంతోషం, అభివ ృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షిస్తూ, ప్రజల సహకారంతో వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని మరింత అభివ ృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు.

# కేవలం ఒక ఫొటో ఉంటే చాలు డీప్‌ఫేక్ వీడియో కాల్స్

**హైదరాబాద్ జై భీమ్ న్యూస్**

(దీపఫేక్ వీడియో కాల్స్)..ఫొటోలను అశ్లీల చిత్రాలుగా (దీపఫేక్ పోర్నోగ్రఫీ) మార్చి, మిమ్మల్ని బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు వసూలు చేస్తారు ఆ ఫొటో వెనుక ప్రమాదకరమైన వైరస్ (మాల్వేర్) ఉండవచ్చు. మీరు ఆ ఫొటోపై క్లిక్ చేయగానే లేదా డౌన్‌లోడ్ చేయగానే మీ ఫోన్‌లోని బ్యాంకింగ్ పాస్‌వర్డ్లు, ఓటీపీ లు నేరగాళ్లకు తెలిసిపోతాయి. , సైబర్ నేరగాళ్లు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ) ఉపయోగించి మీ బ్యాంక్ ఖాతాను ఎలా ఖాళీ చేయగలరో అని సైబర్ నిపుణులు తీవ్రంగా హెచ్చరిస్తున్నారు. కేవలం ఫొటో ద్వారా డబ్బులు ఎలా పోతాయి అనేదానికి కొన్ని ప్రధాన కారణాలు ఇక్కడ ఉన్నాయి:

**డీప్‌ఫేక్ వీడియో కాల్స్ (దీపఫేక్ వీడియో కాల్స్)**

స్కామర్లు మీ సోషల్ మీడియా ఫొటోలను సేకరించి, ఏ ఐ టూల్స్ సహాయంతో మీ ముఖాన్ని వేరే వ్యక్తి వీడియోకు తగిలిస్తారు. ఆ వీడియోలో మీ గొంతును కూడా అనుకరిస్తారు (వాయిస్ క్లోనింగ్). ఆపై మీ బంధువులకో, స్నేహితులకో వీడియో కాల్ చేసి, మీరు ప్రమాదంలో ఉన్నారని లేదా అర్జంట్‌గా డబ్బు కావాలని నమ్మించి డబ్బులు కొట్టేస్తారు.

**బయోమెట్రిక్ హ్యాకింగ్ (ఫేసియల్ రికగ్నిషన్)**

కొన్ని బ్యాంకింగ్ మరియు ఆర్థిక యాప్‌లు ముఖ గుర్తింపు (ఫేసియల్ రికగ్నిషన్) ద్వారా లాగిన్ అయ్యే సదుపాయం కల్పిస్తాయి. నేరగాళ్లు మీ హై-క్వాలిటీ ఫొటోను ఉపయోగించి ఏ ఐ ద్వారా 3%ఐ% మాస్క్‌లు లేదా లైవ్ ఎఫెక్ట్‌లను స ృష్టించి, ఆ యాప్‌లను అన్‌లాక్ చేసే ప్రమాదం ఉంది.

**నకిలీ లోన్ యాప్‌లు.. బ్లాక్‌మెయిలింగ్**

మీరు ఏదైనా తెలియని ఏ ఐ ఎడిటింగ్ యాప్‌లలో (ఉదాహరణకు: ఫొటోను కార్టూన్‌గా మార్చేవి) ఫొటో అప్‌లోడ్ చేసినప్పుడు, ఆ డేటా స్కామర్ల చేతికి వెళ్తుంది. వారు మీ ఫొటోలను అశ్లీల చిత్రాలుగా (దీపఫేక్ పోర్నోగ్రఫీ) మార్చి, మిమ్మల్ని బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు వసూలు చేస్తారు. కేవలం ఒక క్లిక్‌తో ఫోన్ హ్యాకింగ్ ?వాట్సాప్‌లో లేదా మెయిల్‌లో ఏదైనా ఆకర్షణీయమైన ఫొటో పంపి ,లి దాన్ని చూడమని చెబుతారు. ఆ ఫొటో వెనుక ప్రమాదకరమైన వైరస్ (మాల్వేర్) ఉండవచ్చు. మీరు ఆ ఫొటోపై క్లిక్ చేయగానే లేదా డౌన్‌లోడ్ చేయగానే మీ ఫోన్‌లోని బ్యాంకింగ్ పాస్‌వర్డ్లు, ఓటీపీ లు నేరగాళ్లకు తెలిసిపోతాయి.

**సైబర్ నిపుణుల సూచనలు (టిప్స్ ఫర్ సేఫ్టీ)**

నవీన్ రోయ్ సైబర్ నిపుణులు ఈ క్రింది జాగ్రత్తలు పాటించాలని కోరుతున్నారు: అపరిచిత యాప్‌లు వద్దు: సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న క్రేజీ ఏ ఐ ఫొటో ఎడిటింగ్ యాప్‌లలో మీ వ్యక్తిగత ఫోటోలను అప్‌లోడ్ చేయకండి.

**ప్రైవసీ సెట్టింగ్స్:**

మీ సోషల్ మీడియా అకౌంట్లను (ఫేస్బుక్, ఇన్‌స్టాగ్రామ్ ) ప్రైవేట్‌లో ఉంచుకోండి. తెలియని వ్యక్తులు మీ ఫోటోలను డౌన్‌లోడ్ చేయకుండా జాగ్రత్త పడండి.

ఆటో-డౌన్‌లోడ్ ఆఫ్ చేయండి : వాట్సాప్‌లో తెలియని నంబర్ల నుండి వచ్చే ఫోటోలు ఆటోమేటిక్‌గా డౌన్‌లోడ్ కాకుండా సెట్టింగ్స్ మార్చుకోండి.

**సెక్యూరిటీ కోడ్ :**

ఒకవేళ మీ బంధువులు ఎవరైనా వీడియో కాల్ చేసి డబ్బు అడిగితే, వారు నిజంగా మీ వారేనా అని నిర్ధారించుకోవడానికి కుటుంబ సభ్యులకే తెలిసిన ఏదైనా ఒక 'కోడ్ వర్డ్' అడగండి. ఒకవేళ మీరు ఇలాంటి మోసానికి గురైతే వెంటనే 1930 కి కాల్ చేయండి లేదా.. అనుమానాస్పద లింక్ తీసివేయబడిందిలో ఫిర్యాదు చేయండి.




# రాష్ట్రాన్ని గాడిలో పెట్టిన ఘనత బాబుదే: దేవినేని

**విజయవాడ,డిసెంబర్31(జై భీమ్ న్యూస్):**

కూటమి సర్కార్ పాలనలో రాష్ట్రం చీకటి పాలన నుంచి పారదర్శక పాలన దిశగా ముందుకు సాగుతోందని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నాడు అన్ని రంగాల్లోనూ వెనుకబడిన రాష్ట్రాన్ని.. సీఎం చంద్రబాబు నాయుడు తిరిగి గాడిలో పెట్టారని చెప్పారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ.. అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం.. అమరావతి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. పెట్టుబడులు, భారీ ప్రాజెక్టులతో పాటూ రూ.1.35 లక్షల కోట్లతో విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటయ్యాయని గుర్తుచేశారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ దిశగా అడుగులు పడుతున్నాయని తెలిపారు. అలాగే విద్య వ్యవస్థలో పెను మార్పులు చోటు చేసుకున్నాయని దేవినేని పేర్కొన్నారు.

# అసలు దుర్యోధన, దుశ్శాన మమతాయే

**మండిపడ్డ బిజెపి నేత సంబిత్ పాత్ర**

**కోల్‌కతా,డిసెంబర్31(జై భీమ్ న్యూస్) :**

కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను దుశ్శాసనుడితో పోలుస్తూ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ విరుచుకుపడింది. దేశ హోం మంత్రిని బెదిరించడం ఏమిటని నిలదీసింది. పశ్చిమబెంగాల్‌కు దుర్యోధనుడు, దుశ్శాసనుడు కూడా మమతా బెనర్జీయేనని అభివర్ణించింది. ఎన్నికల సన్నాహకాలను సమీక్షించేందుకు మూడు రోజుల పర్యటనకు వచ్చిన కేంద్ర హోం మంత్రిని టీఎంసీ అధినేత్రి బెదిరించారని బీజేపీ ప్రతినిధి సంబిత్ పాత్ర తప్పుపట్టారు. తాము తలుచుకుని ఉంటే మమతా బెనర్జీని ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించిన చోటు నుంచి బయటకు అడుగు పెట్టకుండా చేసేవాళ్లమని అన్నారు. 'ఆ పని చేయకపోవడం మీ అదృష్టం' అని మమతను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మీరు బెదిరించినది అమిత్‌షాను కాదని, ఇండియాను బెదిరించారని అన్నారు. వరుసగా మూడు కీలక ఎన్నికలను తృణమూల్‌కు అప్పగించి ఓటమిపాలైనా ఈసారి మాత్రం బీజేపీ మూడింట రెండు వంతుల మెజారిటీతో బెంగాల్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని సంబిత్ పాత్ర ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ రాజు బిస్తా మాట్లాడుతూ, హోం మంత్రి అమిత్‌షాపై మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు ఏమాత్రం గౌరవం లేకుండా ఉన్నాయని, ఒక ముఖ్యమంత్రి ఈ తరహాలో మాట్లాడటం సరికాదని అన్నారు. బీజేపీ కూడా ఇదే తరహా మాటలు మాట్లాడగలదని, కానీ అది తమ సిద్ధాంతం కాదని పేర్కొన్నారు. కాగా, మమతా బెనర్జీ వ్యాఖ్యలపై అమిత్‌షా ఇంతవరకూ స్పందించలేదు.బంగ్లా సరిహద్దుల నుంచి దేశంలోనికి అక్రమ చొరబాట్లకు మమతా బెనర్జీనే కారణమంటూ అమిత్‌షా మంగళవారంనాడు తప్పుపట్టారు. చొరబాట్లదార్లను తమ ఓటు బ్యాంకుగా ఆమె మార్చుకున్నారని ఆరోపించారు. సరిహద్దు ఫెన్సింగ్‌కు భూములు అడుగుతూ తాము ఏడు లేఖలు రాసినా సీఎం స్పందించలేదన్నారు. టీఎంసీ పాలనలో హింస, అవినీతి రాజ్యమేలాయని ఆరోపించారు. చొరబాట్ల సమస్య కేవలం రాష్ట్ర సమస్య కాదని, జాతీయ భద్రతకు సంబంధించిన అంశమని అన్నారు. అమిత్‌షా వ్యాఖ్యలపై మమత తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. 'బెంగాల్‌కు ఒక దుశ్శాసనుడు వచ్చారు. ఎన్నికలు దగ్గరపడే కొద్దీ దుశ్శాసన, దుర్యోధనులు కనిపించడం మొదలవుతుంది. సమాచార సేకరణ కోసం దుశ్శాసనుడు వచ్చారు. ఫెన్సింగ్ కోసం మమతా బెనర్జీ భూములివ్వలేదని ఇవాళ వాళ్లు చెబుతున్నారు. నేను భూములు ఇవ్వకపోతే ఏమి జరిగి ఉండేది? పేట్రాపోల్‌లో భూములు ఇచ్చింది ఎవరు? ఆండాల్‌లో భూములు ఎవరిచ్చారు?' అని మమతాబెనర్జీ ప్రశ్నించారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో ఎస్ఐఆర్ పేరుతో ప్రజలను వేధింపులకు గురిచేస్తున్నారని బీజేపీని తప్పుపట్టారు.

## రూ. 18.20 లక్షల విలువైన 91 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేసిన సీపీ గౌష్ ఆలం

**సెయిర్ పోర్టల్ ద్వారా కరీంనగర్ కమిషనరేట్‌లో రికవరీల జోరు: ఏడాదిలో 2,056 ఫోన్ల అప్పగింత**




**కరీంనగర్, డిసెంబర్ 31**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను వెలికితీయడంలో సెయిర్ పోర్టల్ సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తూ బాధితులకు ఊరట కలిగిస్తున్నారు. బుధవారం కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ ఆఫ్ పోలీస్ (సీపీ) గౌష్ ఆలం ముఖ్య అతిథిగా పాల్గొని, సుమారు 18 లక్షల 20 వేల రూపాయల విలువ గల 91 రికవరీ మొబైల్ ఫోన్లను బాధితులకు స్వయంగా అందజేశారు.

**టెక్నికల్ టీమ్‌కు ప్రత్యేక ప్రశంసలు - రివార్డుల ప్రకటన:**

ఈ సందరరేగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ.. ఫోన్లను ట్రేస్ చేయడంలో అదుతే ప్రతిభ కనబరిచిన రూరల్ పోలీస్ స్టేషన్ టెక్నికల్ టీమ్ సభ్యులు కానిస్టేబుళ్ళు విశ్వతేజ, రాంసాయి, కీర్తనలను ప్రత్యేకంగా అభినందించారు. వీరి క ృషిని గుర్తించి వారికి త్వరలోనే రివార్డులు అందజేయాలని అధికారులకు సూచించారు.

**వార్షిక గణాంకాలు (జనవరి 1 - డిసెంబర్ 29, 2025):**

సెయిర్ (సెంట్రల్ ఈక్విపిమెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్ ద్వారా కరీంనగర్ కమిషనరేట్ సాధించిన పురోగతిని సీపీ వివరించారు:

మొత్తం ఫిర్యాదులు: 6,700

గుర్తించిన ఫోన్లు: 3,939

బాధితులకు అప్పగించినవి: 2,056 (52% సక్సెస్ రేటు)

రికవరీ ప్రక్రియలో ఉన్నవి: 1,883

**స్టేషన్ల వారీగా ప్రతిభ:**

రికవరీలలో మానకొండూర్ (75%), కరీంనగర్ రూరల్ (73%) అత్యుత్తమ ఫలితాలు సాధించగా, చొప్పదండి, ఇల్లందకుంట, రామడుగు స్టేషన్లు 70% రికవరీతో మెరుగ్గా నిలిచాయి. కరీంనగర్ వన్ టౌన్ అత్యధికంగా 1,011 ఫోన్లను గుర్తించి రికార్డు సృష్టించింది. ఈ కార్యక్రమంలో ఏసీపీ విజయకుమార్, ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి, ఎస్సైలు నరేష్, లక్ష్మా రెడ్డి మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## జర్నలిస్టుల పిల్లలకు ప్రశంసా పత్రాలు అందజేసిన డీజీపీ బి. శివధర్ రెడ్డి




**హైద్రాబాద్, 31 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**


హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకల సందరరేగా బుధవారం రాత్రి జలవిహార్ లో నిర్వహించిన కార్యక్రమంలో డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి జర్నలిస్టుల పిల్లలకు అభినందన పత్రాలు, నగదు బహుమతులు అందజేశారు. ప్రతిభతో ముందుకు సాగుతున్న పిల్లలను హ ృదయపూర్వకంగా అభినందించిన ఆయన, కష్టపడి సాధించిన విజయాలు భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తాయని ఆకాంక్షించారు. ఈ సందరరేగా డీజీపీ మాట్లాడుతూ హైదరాబాద్ ప్రెస్ క్లబ్ మంచి పేరు సంపాదించుకుందని, అధిక సంఖ్యలో సభ్యులు కలిగిన ఈ క్లబ్ ప్రయోజనకరమైన కార్యక్రమాలు నిర్వహిస్తూ జర్నలిస్టుల సంక్షేమానికి క ృషి చేస్తోందని ప్రశంసించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని, ప్రజలకు నిజమైన సమాచారం అందించడం ద్వారా సమాజానికి వారు విశేష సేవ చేస్తున్నారని పేర్కొన్నారు. జర్నలిస్టుల కుటుంబాల్లోని ప్రతిభావంతులైన పిల్లలను గుర్తించి ప్రోత్సహించే ఇలాంటి కార్యక్రమాలు, జర్నలిస్టుల సంక్షేమం పట్ల ప్రెస్ క్లబ్ చూపుతున్న నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు. నూతన సంవత్సర వేడుకల వంటి కార్యక్రమాలు పరస్పర అవగాహన, సాన్నిహిత్యం, స్నేహభావాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు. అలాగే, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ నూతన సంవత్సరం వేడుకలు విజయవంతంగా నిర్వహించాలని, రాబోయే సంవత్సరంలో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, జర్నలిస్టులు జ్వాల నరసింహారావు, అమర్, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు విజయకుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్ వరికుప్పల, ట్రెజరర్ రమేష్ వైట్ల, కామేష్ తదితర జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## లడ్డూప్రాదాల విక్రయంలో రికార్డు

**తిరుమల,డిసెంబర్31(జై భీమ్ న్యూస్):**

తిరుమలలో ఈ ఏడాది శ్రీవారి లడ్డూ ప్రసాదం విక్రయాలు చరిత్రలో నిలిచిపోయే రికార్డును సృష్టించాయి. తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) విడుదల చేసిన గణాంకాల ప్రకారం 2025వ సంవత్సరంలో మొత్తం 13 కోట్ల 52 లక్షల లడ్డూలు విక్రయించి సరికొత్త మైలురాయిని అందుకున్నట్లు టిటిడి తెలిపింది. గత ఏడాది 12 కోట్ల 15 లక్షలు మాత్రమే ఉండగా, ఈ ఏడాది 13 కోట్లు దాటింది. గతేడాది కంటే ఈ ఏడాది సుమారు కోటి 37 లక్షల లడ్డూల విక్రయాలు అదనంగా విక్రయించడం జరిగినట్లు టిటిడి తెలిపింది. కాగా డిసెంబర్ 28వ 2025న ఒక్కరోజే అత్యధికంగా 5 లక్షల 12 వేల లడ్డూలు విక్రయించినట్టు టిటిడి వెల్లడించింది. ఇది ఇప్పటివరకు నమోదైన అత్యధిక సింగిల్ డే లడ్డూ విక్రయాలుగా నిలిచింది.

జై భీమ్
POWER OF PEOPLE
Jai Bheem





# యశ్ 'టాక్సిక్' నుంచి నయనతార క్రేజీ ఫస్ట్ లుక్ విడుదల

'కేజీఎఫ్ 2'తో బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసిన రాకింగ్ స్టార్ యశ్ నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'టాక్సిక్: ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్'. గీతు మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా నుంచి ఈ రోజు నయనతార ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇందులో ఆమె 'గంగ' అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఒక భారీ క్యాసినో బ్యాక్‌డ్రాప్‌లో.. చేతిలో గన్ పట్టుకుని, కళ్లలో తీక్షణతతో నయనతార ఎంతో స్టైలిష్‌గా, అంతే ప్రమాదకరంగా కనిపిస్తున్నారు. ఆమె హావభావాలు సినిమాలోని ఇంటెన్సిటీని, భారీతనాన్ని తెలియజేస్తున్నాయి. ఈ పాత్ర గురించి డైరెక్టర్ గీతు మోహన్ దాస్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "నయనతార స్టార్ డమ్ గురించి, ఆమె స్క్రీన్ ప్రెజెన్స్ గురించి మనందరికీ తెలిసిందే. కానీ 'టాక్సిక్'లో ఆమెలోని సరికొత్త నటనా ప్రతిభను చూస్తారు. షూటింగ్ జరుగుతున్న కొద్దీ గంగ పాత్ర ఆత్మకు, నయనతార వ్యక్తిత్వానికి చాలా దగ్గరి పోలికలు ఉన్నాయని నేను గమనించాను" అని ఆమె పేర్కొన్నారు. ఈ చిత్రంలో ఇప్పటికే కియారా అద్వానీ 'నాడియా'గా, హుమా ఖురేషి 'ఎలిజబెత్'గా నటిస్తున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. యశ్, వెంకట్ కే నారాయణ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రానికి రవి బస్రూర్ సంగీతం అందిస్తుండగా, నేషనల్ అవార్డ్ విన్నర్ రాజీవ్ రవి సినిమాటోగ్రఫీ బాధ్యతలు చేపట్టారు. జాన్ విక్ ఫేమ్ జేజే పెర్రీతో పాటు అన్బరివ్ మాస్టర్స్ యాక్షన్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో ఏకకాలంలో షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు పలు భాషల్లో డబ్ చేయనున్నారు. ఉగాది, ఈద్ పండుగలను పురస్కరించుకుని 2026 మార్చి 19న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు.

# అందుకే 'వడ్డే నవీన్' సినిమాలను పక్కన పెట్టేశాడట!

వడ్డే నవీన్ .. 1990లలో వరుస హిట్లు ఇచ్చిన హీరో. ప్రముఖ నిర్మాత వడ్డే రమేశ్ తనయుడే నవీన్. సొంత బ్యానర్లో భారీ విజయలను అందుకున్న రమేశ్, ఆ తరువాత తన తనయుడు నవీన్ ను హీరోగా పరిచయం చేశారంటూ, ఆనాటి సంగతులను 'ట్రీ మీడియా'వారితో దర్శకుడు నందం హరిశ్చంద్రరావు పంచుకున్నారు. నవీన్ కెరియర్ ను గురించి ఆయన ప్రస్తావించారు."నేను వడ్డే రమేశ్ .. దాసరిగారు కలిసి చేసిన సినిమాలకి పనిచేశాను. అందువలన నవీన్ ఫ్యామిలీ గురించి నాకు బాగా తెలుసు" అని ఆయన అన్నారు. "వడ్డే నవీన్ ను హీరోగా చేయాలని తండ్రి అను కోలేదు .. అది నవీన్ ఇంట్రెస్ట్. అతను వచ్చి అడిగిన తరువాతనే రమేశ్ గారు ఆ విషయాన్ని గురించి ఆలోచన చేశారు. నవీన్ కి శిక్షణ ఇప్పించారు. నవీన్ కూడా చాలా కష్టపడి డాన్సులు .. ఫైట్లు నేర్చుకున్నాడు. అతనిని నేను ప్రతిరోజూ చూస్తూ ఉండేవాడిని. తొలి సినిమాగా నవీన్ చేసిన 'కోరుకున్న ప్రియుడు' బాగా ఆడింది. ఆ తరువాత చేసిన 'పెళ్లి' .. 'ప్రియా ఓ ప్రియా' సూపర్ హిట్ అయ్యాయి. దాంతో ఆయన క్రేజ్ ఒక్కసారిగా పెరిగిపోయింది" అని అన్నారు. వడ్డే నవీన్ ను ఫ్యామిలీ ఆడియన్స్ ఓన్ చేసుకున్నారు. అందుకు కారణం ఆయన చేసిన 'స్నేహితులు' .. 'చాలా బాగుంది' వంటి సినిమాలే. డాన్స్ పరంగా కూడా ఆయనకి మంచి పేరు వచ్చింది. అయితే ఆ తరువాత ఆయన చేసిన సినిమాలు ఆశించిన ఫలితాలు రాబట్టలేకపోవడం మొదలైంది. దాంతో ఆయన గ్యాప్ తీసుకున్నాడు. అడపాదడపా చేసిన సినిమాలు కూడా అంతగా ఆడలేదు. అలాంటి ఆయన న్యూ ఇయర్లో 'ట్రాన్స్ ఫర్ త్రిమూర్తులు' సినిమాతో రీ ఎంట్రీ ఇస్తుండటం విశేషం" అని చెప్పారు.





# సంక్రాంతి బ్యూటీకి సక్సెస్ ఖాయమంటున్న ఫ్యాన్స్!

హీరోయిన్ గా ఎంట్రీతోనే హిట్ కొట్టకపోతే ఆ హీరోయిన్ కెరియర్ పుంజుకోవడానికి కొంత సమయం పడుతుంది. అప్పటివరకూ నిదానంగా సినిమాలు చేస్తూ .. సరైన ఛాన్స్ కోసం వెయిట్ చేయవలసిందే. ఈ లోగా వరుస హిట్లతో దూసుకుపోతున్న హీరోయిన్స్ ధాటిని తట్టుకుని నిలబడాల్సిందే. మీనాక్షి చౌదరి ఆ పని చేయడం వల్లనే ఒక్కో మెట్టూ ఎక్కుతూ స్టార్ డమ్ ను సొంతం చేసుకుంది. 2026 సంక్రాంతి బరిలో 'అనగనగా ఒక రాజు' సినిమాతో దిగుతోంది. నవీన్ పోలిశెట్టి జోడీగా ఆమె నటించిన ఈ సినిమాతో దర్శకుడిగా 'మారి' పరిచయమవుతున్నాడు. 2024 – 2025 ఈ రెండేళ్లు మీనాక్షి చౌదరికి చాలానే హెల్ప్ చేశాయని చెప్పాలి. 2024లో ఆమె ఇక్కడ మహేశ్ బాబు తోను .. కోలీవుడ్ లో విజయ్ తోను సినిమాలు చేసింది. అలాగే దుల్కర్ తో 'లక్కీ భాస్కర్' చేసింది. ఇలా ఒకే ఏడాదిలో ముగ్గురు స్టార్ హీరోలతో చేసిన సినిమాలను తన ఖాతాలో వేసుకుంది. మహేశ్ బాబుతో చేసిన 'గుంటూరు కారం' సినిమా 2024 సంక్రాంతి బరిలో నిలిచి భారీ వసూళ్లను సాధించింది. అలాగే ఈ ఏడాది సంక్రాంతికి ఆమె 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో సంచలన విజయాన్ని అందుకుంది. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో గ్లామర్ పరంగా .. నటన పరంగా కూడా మీనాక్షి మరిన్ని మార్కులు కొట్టేసింది. సంక్రాంతి బ్యూటీగా యూత్ కి మరింత చేరువైంది. అలాంటి మీనాక్షి చౌదరి మళ్లీ ఇప్పుడు 'అనగనగా ఒక రాజు' సినిమాతో 2026 జనవరిలో ఆడియన్స్ ను పలకరించనుంది. గట్టిపోటీ మధ్య ఈ సినిమా విడుదలవుతోంది. సంక్రాంతి సెంటిమెంట్ ఈసారి కూడా ఆమెకి కలిసిరావడం ఖాయమనేది ఫ్యాన్స్ మాట. ఇక చైతూ జోడీగా ఆమె చేస్తున్న 'వృషకర్మ' లైన్లో ఉన్న సంగతి తెలిసిందే.